షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 226 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 28 జూన్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 226 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE June 28, 2024 PAGES : 8 PRICE : 3/-


## జులై 1 న పెంచిన పెన్షన్‌లు

65 లక్షల పేద కుటుంబాలకు మేలు

మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి

అమరావతి,జూన్27(షణ్ముఖవెలుగు): రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియా వేదికగా మాట్లాడారు. ఇందులో భాగంగా 65 లక్షల పేద కుటుంబాలకు మేలు జరిగేలా సంక్షేమాన్ని అమలు చేస్తామని, ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేర్చారని, జులై 1 న పెంచిన పెన్షన్ లను ఇస్తామని ఆయన తెలిపారు. చంద్రబాబు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చారని ఆయన చెప్పుకొచ్చారు. రూ.3 వేల పెన్షన్ ను రూ.4 వేలకు

మిగతా 2లో..




## దేశాభివృద్ధి ప్రతిఒక్కరి లక్ష్యంకావాలి

పదేళ్ల పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం

రిఫార్మ్, పర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ ఆధారంగా ముందుకు

మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది

నీట్, నెట్ పేపర్ లీకేజీపై కొనసాగుతున్న దర్యాప్తు

ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం



న్యూఢిల్లీ,జూన్27(షణ్ముఖవెలుగు): దేశాభివృద్ధి ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆకాంక్షించారు..పదేళ్ల పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు. రిఫార్మ్, పర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ ఆధారంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పెట్టుబడులు, ఉపాధి కల్పనకు ప్రాధాన్య మిచ్చామని తెలిపారు. 18వ లోక్‌సభ తొలి సమావేశాల నాలుగోరోజు ఆమె పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి మాట్లాడారు. గత పదేళ్లలో కేంద్రప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు.. రానున్న ఐదేళ్లలో ప్రభుత్వ ప్రాధాన్యతలను ఆమె తన ప్రసంగంలో వివరించారు. మొదటగా ఆమె కొత్తగా గెలిచిన ఎంపీలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజల విశ్వాసం గెలిచి లోక్‌సభకు ఎన్నికయ్యా రన్నారు.

మిగతా 2లో..



ఒకే ఒక ఎన్టీఆర్.. ఒకే ఒక రామోజీరావు.. ఇద్దరూ ఇద్దరే అని వ్యాఖ్యానించారు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు.. ఆంధ్రప్రదేశ్‌లోని కానూరులో ప్రభుత్వం నిర్వహించిన రామోజీరావు సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ తో పాటు రామోజీరావుకు భారతరత్న ఇవ్వాలన్నది ప్రతీ ఒక్కరి ఆకాంక్ష అన్నారు.. ఇక, అమరావతి, ఢిల్లీలో రామోజీ విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేస్తాం.. అమరావతిలో ఓ రోడ్ కు రామోజీ మార్గ్ అని పేరు పెడతాం.. విశాఖలో రామోజీరావు చిత్రపురి నిర్మిస్తాం అని పేర్కొన్నారు.. భయమనేది రామోజీరావు జీవితంలో లేదు.. పోరాటం ఆయనలో ఓ భాగం.. రామోజీరావు అక్షర శిఖరం.. సాధారణ కుటుంబంలో పుట్టి అచంచలమైన విశ్వాసంతో ఎదిగారు.. రామోజీరావు వ్యక్తి కాదు వ్యవస్థ.. చేపట్టిన ఏ రంగమైనా ఉన్నత స్థానంలో నిలిపేందుకు కృషి చేశారు అంటూ ఆ అక్షర యోధుడిని స్మరించుకున్నారు.

# రామోజీరావు అక్షర శిఖరం

రామోజీరావుకు భారతరత్న ఇవ్వాలన్నది ప్రతీ ఒక్కరి ఆకాంక్ష

రామోజీరావు స్ఫూర్తిని భావితరాలకు అందించాలి

రామోజీరావు వ్యక్తికాదు. ఓ వ్యవస్థ అన్న చంద్రబాబు

విశాఖలో చిత్రనగరి ఏర్పాటు చేస్తాం

రామోజీకి ఘనంగా నివాళి అర్పించిన సిఎం

రామోజీ ప్రజల పక్షపాతి

జర్నలిస్ట్ విలువలకు పట్టం కట్టారు

అమరావతిలో రామోజీ విగ్రహ ఏర్పాటుకు కృషి

విజయవాడ సంస్మరణ సభలో డిప్యూటి సిఎం పవన్

విజయవాడ,జూన్27(షణ్ముఖవెలుగు): రామోజీరావు స్ఫూర్తిని భావితరాలకు అందించాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. సమాజానికి ఆయన ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత రామోజీరావు సంస్మరణ సభకు పలువురు పాత్రికేయ, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. విజయవాడ శివారు కానూరులో ఏర్పాటు చేసిన సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, రామోజీరావు కుటుంబ సభ్యులు, ప్రముఖ పాత్రికేయులు, రాష్ట్ర మంత్రులు, సినీ ప్రముఖులు హాజరై పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... 'రామోజీరావు వ్యక్తికాదు. ఓ వ్యవస్థ. ఏ పనిచేసినా.. ఎప్పుడూ ప్రజాహితం కోరుకునేవారు. నీతి, నిజాయితీకి ప్రతిరూపం రామోజీరావు. మారుమూల

మిగతా 2లో..

## అమరావతి నిర్మాణానికి పదికోట్ల విరాళం

రామోజీ చూపిన బాటలో నడుస్తాం

ప్రజాస్వామ్య విలువలకోసం తపించాన రామోజీ

సంస్మరణ సభలో ఈనాడు ఎండి కిరణ్

విజయవాడ,జూన్27(షణ్ముఖవెలుగు): అమరావతి దేశంలోనే గొప్ప నగరంగా మారాలని ఈనాడు సంస్థల ఎండీ సీహెచ్ కిరణ్ ఆకాక్షించారు. విజయవాడలోని కానూరులో రామోజీ సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. నవ్యాంధ్ర రాజధాని పేరును అమరావతిగా రామోజీరావు సూచించినట్లుగా కిరణ్ వెల్లడించారు. ఈ సందర్భంగా అమరావతి నిర్మాణానికి రూ.10కోట్లు విరాళం ప్రకటిస్తున్నామని కిరణ్ తెలిపారు. ప్రజా శ్రేయస్సు కోసం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం జీవితాంతం పరితపించిన వ్యక్తి రామోజీరావు అని చెప్పుకొచ్చారు. ఈ సభను ఏర్పాటు చేసినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కిరణ్ ధన్యవాదాలు తెలిపారు. తన తండ్రి రామోజీరావు ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లే సంకల్ప సభగా దీనిని భావిస్తున్నామని కిరణ్ అభిప్రాయపడ్డారు. ప్రజా శ్రేయస్సు కోసం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం జీవితాంతం పరితపించిన వ్యక్తి రామోజీరావు అని కిరణ్ అన్నారు. సంస్మరణ సభకు పలువురు పాత్రికేయ, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. విజయవాడ శివారు కానూరులోని అనుమోలు గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు,

మిగతా 2లో..



## నీట్ లీకేజీపై దర్యాప్తు ముమ్మరం

బీహార్‌లో ఇద్దరిని అరెస్ట్ సిబిఐ

న్యూఢిల్లీ,జూన్27(షణ్ముఖవెలుగు): నీట్-యూజీ 2024 పరీక్ష పేపర్ లీక్ కేసు దర్యాప్తును సీబీఐ వేగవంతం చేసింది. దీనికి సంబంధించి అరెస్టులు మొదలుపెట్టింది. ఈ కేసుతో సంబంధం ఉన్నట్లు

మిగతా 2లో..

## నిలకడగా అద్వానీ ఆరోగ్యం


వృద్ధాప్య సంబంధిత ఆరోగ్య సమస్యలు

యూరాలజీ వైద్యుల పర్యవేక్షణలో వైద్యం

ఎయిమ్స్ వైద్యుల ప్రకటన

ఎయిమ్స్ నుంచి అద్వానీ డిశ్చార్

న్యూఢిల్లీ,జూన్27(షణ్ముఖవెలుగు): బీజేపీ అగ్రనేత, మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఎయిమ్స్ ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఆయన్ని వైద్యులు నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపాయి. ప్రస్తుతం అద్వానీ వయసు 96 ఏళ్లు. వయో సంబంధిత అనారోగ్య సమస్యలతోనే ఆయనను ఆస్పత్రిలో చేర్చినట్టు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. మూడు నెలల కిందటే కేంద్ర ప్రభుత్వం అద్వానీకి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నను ప్రదానం చేసిన విషయం తెలిసిందే. వృద్ధాప్య



మిగతా 2లో..

## సిఎస్ నీరబ్ కుమార్ సర్వీసు పొడిగింపు

ప్రభుత్వ అభ్యర్థను కేంద్రం అంగీకారం

మరో ఆరు నెలలపాటు ఆయనే ప్రభుత్వ కార్యదర్శి

అమరావతి,జూన్27(షణ్ముఖవెలుగు): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పదవీ కాలం పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మరో 6 నెలలు పొడిగించాలంటూ ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇటీవలే కేంద్రానికి లేఖ రాశారు. ఈ లేఖను పరిగణనలోకి తీసుకున్న కేంద్రం నీరబ్ కుమార్ పదవీకాలాన్ని పొడగించింది. ఈ మేరకు

## రోడ్ల నిధులు ఎటు దారిమళ్లాయో చెప్పండి?

ఎంతకాలంగా రోడ్ల మరమ్మత్తులు చేపట్టలేదో చూడండి

వెంటనే సమగ్ర నివేదిక తాయరు చేసిఇవ్వండి

అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్



విజయవాడ,జూన్27(షణ్ముఖవెలుగు): రోడ్ల కోసం కేటాయించిన నిధులను ఏం చేశారో నివేదిక ఇవ్వాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. అలాగే.. ఎంత కాలం నుంచి రోడ్లు మరమ్మత్తులు చేయలేదనే వివరాలను కూడా సమర్పించాలని కోరారు. గ్రామాలవారీగా చేపట్టిన పనుల వివరాలను సైతం స్థానిక ప్రజలకు తెలిపేలాగా బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. గురువారం పీఆర్ / ఆర్డీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ విభాగాల సమీక్షలో భాగంగా.. ఆయన ఈ మేరకు ఆదేశాలను జారీ చేశారు. వైసీపీ వాళ్లు చివరకు డేటా ఎంట్రీ ఆపరేటర్లను సైతం విడిచిపెట్టలేదని, వారిని కూడా వేధింపులకు గురి చేసిందని పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 2లో..

## పోలీస్ వ్యవస్థను దిగజార్చిన గత ప్రభుత్వం

నిధులు ఇవ్వకుండా నీరసింపచేశారు

కేవలం నాయకుల రక్షణకే పోలీసులు ఉపయోగం

గంజాయి నిర్మూలన, మహిళల రక్షణ తమ కర్తవ్యం

కక్షసాధింపు చర్యలకు తాము ఎప్పుడూ దూరమే

పోలీస్ ఉన్నతాధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష



అమరావతి,జూన్27(షణ్ముఖవెలుగు): నిర్దుష్ట ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని, నాలుగు అంశాలను అజెండాగా పెట్టుకున్నామని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గంజాయి నిర్మూలన, మహిళలకు రక్షణ, పోలీసుల సంక్షేమం, పోలీసు శాఖలో నియామకాల భర్తీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. 'రెడ్ బుక్' కక్ష సాధింపు చర్యలకు కాదన్నారు. గత ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా పనిచేసిన అధికారులపై చట్టపరంగా చర్యలుంటాయని చెప్పారు. తమకు కక్ష సాధింపు ఉంటే.. ఇంతకాలం ఆగుతామా అని వ్యాఖ్యానించారు. పగ, ప్రతీకారాల ఆలోచన చేయడం లేదని..

మిగతా 2లో..

## పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి 14 రోజుల రిమాండ్

భారీ బందోబస్తు నడుమ నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలింపు

అమరావతి,జూన్27(షణ్ముఖవెలుగు): మాచర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డికి బిగ్ షాకే తగిలింది. తాజాగా న్యాయస్థానం ఆయనకు మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి 14 రోజుల రిమాండ్ విధించింది. మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానంలో వాదనలు విన్న న్యాయమూర్తి చివరికి ఆయనకు 14 రోజుల రిమాండ్ ను విధించారు. దింతో ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఇందులో భాగంగా నేడు ఆయనను వైకాపా మాజీ ఎమ్మెల్యే

## మాజీమంత్రి పెద్దిరెడ్డికి భారీషాక్

టిడిపిలో చేరిన పుంగనూర్ మున్సిపల్ ఛైర్మన్ బాషా

ఆయన వెంటే మరో 12 మంది కౌన్సిలర్ల జంప్



తిరుపతి,జూన్27(షణ్ముఖవెలుగు): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి భారీ షాక్ తగిలింది. పుంగనూరు మున్సిపల్ ఛైర్మన్ అలీమ్ భాషతో పాటు 12 మంది మున్సిపల్ కౌన్సిలర్లు తెలుగుదేశంలో చేరారు. పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి అలియాస్ చల్లా బాబు ఆధ్వర్యంలో ఛైర్మన్, కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. దీంతో పుంగనూరు మున్సిపల్ కార్యాలయంపై టీడీపీ జెండా రెపరెపలాడనుంది. చల్లా రామచంద్రారెడ్డి వ్యూహం విజయవంతమైంది.

మిగతా 2లో..

# నిలకడగా అద్వానీ ఆరోగ్యం

మొదటిపేజీ తరువాయి..

సంబంధ సమస్యలతో బాధపడుతున్న అద్వానీ రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ అవార్డుల కార్యక్రమానికి హాజరుకాలేకపోయారు. దీంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా అద్వానీ నివాసానికి వెళ్లి పురస్కారాన్ని అందించారు. మాజీ ఉప ప్రధాని, బీజేపీ సీనియర్ నేత లాల్ కృష్ణ అద్వానీ ఆరోగ్యం క్షీణించడంతో ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేర్పించారు. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయనను బుధవారం రాత్రి 10.30 గంటలకు ఎయిమ్స్‌లో చేర్చారు. అద్వానీకి యూరాలజీకి సంబంధించిన సమస్యలు ఉన్నాయి. యూరాలజీ ప్రొఫెసర్ డాక్టర్ అమలేష్ సేథ్ ఆధ్వర్యంలో ఆయన చికిత్స పొందుతున్నారు. అద్వానీ మెడికల్ బులెటిన్‌ను ఎయిమ్స్ వైద్యులు, వైద్య నిపుణులు త్వరలో విడుదల చేయనున్నారు. ఎల్‌కే అద్వానీ దేశ అత్యున్నత పౌర గౌరవ పురస్కారమైన భారతరత్నను ఈ ఏడాది 2024లోనే స్వీకరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎల్‌కే అద్వానీ నివాసానికి వెళ్లి భారతరత్నతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కూడా పాల్గొన్నారు. అద్వానీ ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఆయన నివాసంలోనే ఆయనకు భారతరత్నను ప్రదానం చేశారు. ఎల్‌కే అద్వానీ 1927 నవంబర్ 8న అవిభాజ్య భారతదేశంలో, ప్రస్తుత పాకిస్థాన్‌లోని కరాచీలో జన్మించారు. సెప్టెంబర్ 12, 1947న పాకిస్థాన్‌ను విడిచిపెట్టి అతని కుటుంబం భారతదేశానికి వచ్చిందని ఆయన ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. లాల్ కృష్ణ అద్వానీకి ఒక కుమార్తె ప్రతిభా అద్వానీ, కుమారుడు జయంత్ అద్వానీ ఉన్నారు. అద్వానీ కొడుకు, కుతురు ఇద్దరూ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కరాచీలోని సెయింట్ పాట్రిక్స్ స్కూల్ నుంచి తన ప్రాథమిక విద్యను పూర్తి చేశారు. విభజన తర్వాత భారతదేశంలోని ముంబైలోని ప్రభుత్వ న్యాయ కళాశాల నుంచి న్యాయ పట్టా అందుకున్నారు. అద్వానీ ఫిబ్రవరి 25, 1965న కమల అద్వానీని వివాహం చేసుకున్నారు. అద్వానీ దేశభక్తి కారణంగా ఆర్‌ఎస్‌ఎస్ వైపు మొగ్గు చూపారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, లాల్ కృష్ణ అద్వానీ ఈ స్వాతంత్ర్య వేడుకలను జరుపుకోలేకపోయారు. ఎందుకంటే అప్పుడు ఆయన పాకిస్తాన్‌లో ఉన్నారు. దేశ విభజన తర్వాత కరాచీ నుంచి ఢిల్లీకి వచ్చి రాజస్థాన్‌లో సంఘ్ ప్రచారానికి శ్రీకారం చుట్టారు. సంఘ్ ప్రచారక్‌గా చాలా కాలం పనిచేశారు. 1947 నుంచి 1951 వరకు కరాచీ శాఖ ఖా కార్యదర్శిగా, భరత్‌పూర్, అల్వార్, బుండి, కోట, ఝులావర్‌లలో ఖా కార్యక్రమాలను నిర్వహించారు.

లాల్ కృష్ణ అద్వానీ రాజకీయ ప్రయాణం గురించి మాట్లాడుకుంటే 1951లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జన్ సంఘ్ స్థాపించినప్పుడు, 1957 వరకు అద్వానీ పార్టీ కార్యదర్శిగా ఉన్నారు. ఆ తర్వాత 1973 నుంచి 1977 వరకు జన్ సంఘ్ అధ్యక్షుడిగా పనిచేశారు. 1980లో భారతీయ జనతా పార్టీ స్థాపించినప్పుడు, ఆయన దాని వ్యవస్థాపక సభ్యుడిగా ఉన్నారు. అద్వానీ 1980 నుంచి 1986 వరకు బీజేపీ ప్రధాన కార్యదర్శిగా, 1986 నుంచి 1991 వరకు బీజేపీ అధ్యక్షుడిగా వర్క్ చేశారు. అద్వానీ మూడుసార్లు బీజేపీ అధ్యక్షుడిగా, 5 సార్లు లోక్‌సభ ఎంపీగా, 4 సార్లు రాజ్యసభ ఎంపీగా పనిచేశారు. 1977 నుంచి 1979 వరకు తొలిసారిగా కేంద్రంలో మంత్రిగా పనిచేశారు. ఆ కాలంలో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ బాధ్యతలు చేపట్టారు. రాజకీయాల్లో 'యాత్రల' సంస్కృతికి నాంది పలికిన నాయకుడు లాల్ కృష్ణ అద్వానీ. అయోధ్యలో రామమందిరానికి డిమాండ్ ఉధృతంగా ఉన్న సమయంలో, లాల్ కృష్ణ అద్వానీ గుజరాత్‌లోని సోమనాథ్ నుంచి అయోధ్య వరకు రథయాత్ర ప్రారంభించారు. దీని కారణంగా దేశ రాజకీయాల్లో హిందూత్వ రాజకీయాలు ఉద్భవించాయి. కానీ బీహార్‌లో అప్పటి ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ ఆయనను సమస్తిపూర్‌లో అరెస్టు చేశారు. ఈ సంఘటన తర్వాత అద్వానీ రాజకీయాల్లో హీరోగా ఎదిగారు. ఈ నేపథ్యంలో ఆయన్ని గురువారం ఎయిమ్స్ నుంచి వైద్యులు డిశార్జ్ చేశారు. ఆయన ఆరోగ్యంపై మూత్ర ,గుండె, వృద్ధాప్యంకు సంబంధించిన ప్రత్యేక వైద్య బృందం క్షుణ్ణంగా పరీక్షలు నిర్వహించి.. నివేదికలను పరిశీలించింది. అనంతరం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్య బృందం స్పష్టం చేసింది. దీంతో ఆయన్ని డిశార్చ్ చేసినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

# నీట్ లీకేజీపై దర్యాప్తు ముమ్మరం

మొదటిపేజీ తరువాయి..

భావిస్తున్న మనీశ్ ప్రకాశ్, అశుతోష్‌ను బిహార్‌లోని పట్నాలో అదుపులోకి తీసుకొంది. ఈ కేసులో లీకైన పేపర్‌ను పొందిన విద్యార్థులను మనీశ్ తన కారులోనే తరలించినట్లు గుర్తించారు. వీరిలో రెండు డజన్ల మందికి అతడే ఒక రూమ్ కూడా బుక్ చేసినట్లు తెలుస్తోంది. ఇక రెండో నిందితుడైన అశుతోష్ పేపర్ లీక్‌లో భాగస్వాములైన విద్యార్థులకు తన ఇంట్లోనే ఆశ్రయం కల్పించాడు. ఇప్పటికే పేపర్ లీక్‌కు సంబంధించి సీబీఐ క్రిమినల్ కేసు నమోదు చేసింది. దీంతోపాటు బిహార్, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వాలు నమోదుచేసిన అభియోగాలను కూడా తమకు బదలాయించాలని నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే గుజరాత్‌లోని గోద్రా తాలుకా పోలీస్‌స్టేషన్‌లో మాల్‌ప్రాక్టీస్‌పై ఓ ఎఫ్ఐఆర్ నమోదైంది. సీబీఐ మొత్తం ఈ వ్యవహారంలో ఆరు కేసులను దర్యాప్తు చేస్తోంది. నీట్–యూజీ 2024 పరీక్షను దేశవ్యాప్తంగా మే 5వ తేదీన నిర్వహించింది. దీనికి 24 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పేపర్ బిహార్, గుజరాత్ రాష్టాల్లో లీకైనట్లు ఇటీవల కాలంలో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ మధ్యలోనే జూన్ 4న ఎన్‌టీఏ ఫలితాలు ప్రకటించడం వివాదాస్పదంగా మారింది. దీంతో కేంద్రం కూడా ఈ వ్యవహారంపై దృష్టి సారించింది.

# జులై 1 న పెంచిన పెన్షన్‌లు


మొదటిపేజీ తరువాయి..

చంద్రబాబు పెంచారు. అలాగే మూడు నెలల బకాయిలు కలిపి రూ.7 వేల చొప్పున ఇస్తామని ఆయన అన్నారు. పెన్షన్ల పంపిణీకి వాలంటీర్లను ప్రభుత్వం ఉపయోగించుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు. వీటి కోసం ప్రభుత్వ ఉద్యోగులే ఇంటిటికీ వెళ్లి పెన్షన్లను పంపిణీ చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోందని., గతంలో రూ.2,700 కోట్ల నిధులను పెన్షన్ ల కోసం వెచ్చిస్తుండగా.. ఇప్పుడు రూ. 4,400 కోట్ల మేర పెన్షన్ లను ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఎన్టిఆర్ భరోసా పేరుతో పెన్షన్లను పంపిణీ చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అర్హులందరికీ పెన్షన్ లు అందేలా చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# సిఎస్ నీరబ్ కుమార్ సర్వీసు పొడిగింపు

మొదటిపేజీ తరువాయి..

డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ గురవారం ఉత్తర్వులు జారీ చేసింది. నిజానికి ఈ నెలాఖరుకు నీరబ్ కుమార్ ప్రసాద్ పదవీవిరమణ చేయాల్సి ఉంది. తాజా ఉత్తర్వులతో ఆయన మరో ఆరు నెలలు ఈ పదవిలో ఉండనున్నారు. ఆయన పదవీ కాలం జులై 1 నుంచి డిసెంబర్ 31 వరకూ పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా, కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్ర సీఎస్‌గా నీరభ్ కుమార్ జూన్‌లో బాధ్యతలు చేపట్టారు. ఆయన పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగుస్తుండడంతో ఇటీవల ప్రభుత్వం ఆయన సర్వీసు పొడిగించాలని కేంద్రానికి లేఖ రాసింది. ప్రభుత్వ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్రం ఆయన పదవీ కాలం పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వానికి




కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ సమాచారం ఇచ్చింది. నీరభ్ కుమార్ ప్రసాద్ సీఎస్ కావడానికి ముందు రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1988లో ప.గో జిల్లాలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. 1990లో తూ.గో సబ్ కలెక్టర్, 1991లో ఏటూరునాగారం ఐటీడీఏ పీవో, 1992లో కృష్ణా జిల్లా పీడీ ఆర్డీఏగా పనిచేశారు. 1993లో కృష్ణా జిల్లా జేసీగా, 96లో ఖమ్మం కలెక్టర్‌గా, 98లో చిత్తూరు కలెక్టర్‌గా సేవలందించారు. 1999లో యువజన సంక్షేమ శాఖ డైరెక్టర్, శాప్ ఎండీగా పనిచేశారు. 2000వ సంవత్సరంలో డిప్యుటేషన్‌పై కేంద్ర సర్వీసులకు వెళ్లారు. 2005లో రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి ఎండీగా, 2007లో పరిశ్రమల శాఖ కమిషనర్‌గా, 2009లో మత్స్యశాఖ కమిషనర్‌గా సేవలందించారు. 2012లో రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. 2014లో జీఏడీ ముఖ్య కార్యదర్శిగా, 2015లో వైటీసీఏ ముఖ్య కార్యదర్శిగానూ విధులు నిర్వర్తించారు. 2017లో కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. 2018లో టీఆర్అండ్‌బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా, 2019లో రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా, ప్రస్తుతం ఏపీ సీఎస్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

# దేశాభివృద్ధి ప్రతిఒక్కరి లక్ష్యంకావాలి

మొదటిపేజీ తరువాయి..

ప్రజల ఆకాంక్షలను ప్రతి సభ్యుడు నెరవేరుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రథమ కర్తవ్యంగా ఎంపీలు పనిచేయాలన్నారు. ప్రజల సుస్థిరతకు పట్టాం కట్టారని.. విశ్వమంతా దేశంలో జరిగిన ఎన్నికలను పరిశీలించిందన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందుకెళ్తోందన్నారు. అభివృద్ధిలో తమ ప్రభుత్వం పరుగులు పెడుతుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. మౌలిక వసతులు కల్పలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తోందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని.. రైతులు?, మహిళలు, యువత సాధికరత దిశగా ప్రభుత్వం పయనిస్తోందన్నారు. సిఎఎ ప్రకారం శరణార్థులకు ప్రభుత్వం పౌరసత్వం మంజూరు చేయడం ప్రారంభించిందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కించపరిచే ప్రతి ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. దేశ ఖ్యాతిని దిగజార్చేలా ఎవరూ వ్యవహరించకూడదని అన్నారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ప్రస్తుతం మరో కీలక నిర్ణయం తీసుకోబోతున్నామన్నారు. 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరికీ ఆయుష్మాన్ భారత్ కింద ఉచిత ఆరోగ్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. గతంలో తీసుకొచ్చిన ఎన్నో సంస్కరణలతో దేశంలో ఎన్నో మార్పులు తీసుకురాగలిగామని చెప్పారు. జీఎస్టీ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో వాణిజ్యం, వ్యాపార కార్యకలాపాలు సులభతరమయ్యాయన్నారు. దేశ ప్రజలు సుస్థిరతకు పట్టం కట్టారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. ప్రజలు ప్రభుత్వ సుస్థిరత, నిజాయతీని నమ్మారని అన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందన్నారు. పంటలకు మద్దతు ధరకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకువచ్చామని.. ప్రజాక్షేమం కోసం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. గ్లోబల్ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలకు ప్రోత్సాహం అందిస్తున్నామని.. రైతుల సంక్షేమం కోసం అతి పెద్ద నెట్‌వర్క్ ఏర్పాటు చేసినట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో అడవుల విస్తరణ ఉంటుందన్నారు. ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఆయుష్మాన్ భారత్‌తో దేశ ప్రజల ఆరోగ్యానికి రక్షణ కల్పిస్తున్నామని, చిన్నరైతులకు పీఎం సమ్మాన్ నిధి ఏర్పాటు చేసినట్లు రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు. పదేళ్ల పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని, పెట్టుబడులు, ఉపాధికల్పనకు అధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాలను ప్రజలు విశ్వసించారని.. ఆర్గానిక్ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరిగిందని రాష్ట్రపతి తెలిపారు. ప్రపంచవ్యాప్త డిమాండ్ మేరకు భారత్ ఉత్పత్తులు అందిస్తోందన్నారు. ఆరోగ్య రంగంలో భారత్ అగ్రగామిగా ఉందని తెలిపారు. తమ దేశం వేగంగా పురోగతి సాధిస్తోందన్నారు. దేశంలో పేపర్ లీకేజీ ఘటనలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు. నీట్, నెట్ పేపర్ లీకేజీపై ఆమె తన ప్రసంగంలో మాట్లాడుతూ.. దర్యాప్తు కొనసాగుతుందన్నారు. పేపర్ లీకేజీపై నిష్పక్షపాతంగా విచారణ జరుగుతోందన్నారు. నిందితులపై చర్యలు తప్పవన్నారు. పేపర్ లీకేజీపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించడం ప్రభుత్వ జవాబుదారీతనాన్ని తెలియజేస్తుందన్నారు. అలాగే దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఆరు దశాబ్దాల తర్వాత దేశంలో సంపూర్ణ మెజారిటీతో సుస్థిర ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజలు మూడోసారి విశ్వాసం చూపించారని తెలిపారు. ప్రతి భారతీయుడి ఆకాంక్షలను ఈ ప్రభుత్వం నెరవేర్చగలదని రాష్ట్రపతి తెలిపారు. 18వ లోక్‌సభ అమృత కాలం ప్రారంభ సంవత్సరాల్లో ఏర్పడిందన్నారు. త్వరలోనే ఈ ప్రభుత్వం తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుందని తెలిపారు. ఈ బడ్జెట్ ప్రభుత్వ ఆర్థిక విధానాలను తెలియజేయడంతో పాటు అనేక కీలక నిర్ణయాలు బడ్జెట్‌లో ఉండే అవకాశాలున్నాయనే సంకేతాలను రాష్ట్రపతి తన ప్రసంగం ద్వారా ఇచ్చారు. దాదాపు 64 కోట్ల మంది ఓటర్లు తమ కర్తవ్యాన్ని ఉత్సాహంగా నిర్వర్తించారన్నారు. ఈసారి మహిళలు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారని తెలిపారు. కశ్మీర్ లోయలో రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదైందని తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగిస్తున్నంత సేపు ప్రధాని మోడీ సహా అధికార సభ్యులు బల్లలు చరిచారు.

# అమరావతి నిర్మాణానికి పదికోట్ల విరాళం

మొదటిపేజీ తరువాయి..

ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, రామోజీరావు కుటుంబ సభ్యులు, ప్రముఖ పాత్రికేయులు, రాష్ట్ర మంత్రులు, సినీ ప్రముఖులు హాజరై పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ.. ప్రజల హక్కులను పాలకులు కబళించినప్పుడల్లా ఆయన బాధితుల పక్షం వహించేవారు.

దేశంలో ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా ఆదుకునేందుకు సిద్ధంగా ఉండేవారు. ఆయన నమ్మిన పాటించిన విలువలను త్రికరణ శుద్ధిగా కొనసాగిస్తామని మా కుటుంబ సభ్యులు, నా తరఫున సభా ముఖంగా మాటిస్తున్నా. నాన్నగారి స్ఫూర్తితో ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంటామని హామీ ఇస్తున్నా. రాజధాని అమరావతి కోసం రూ.10 కోట్లు విరాళం ప్రకటిస్తున్నాం. అమరావతి దేశంలోనే గొప్ప నగరంగా మారాలి. నవ్యాంధ్ర రాజధాని అమరావతి పేరు రామోజీరావుగారు సూచించారు. ఈ సభ నాన్నగారి ఆశయాలు, ఆలోచనలను ముందుకు తీసుకెళ్లే సంకల్ప సభగా భావిస్తున్నాం. సంస్మరణ సభ నిర్వహించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు' అని కిరణ్ తెలిపారు.

# రామోజీరావు అక్షర శిఖరం



మొదటిపేజీ తరువాయి..

గ్రామంలో పుట్టి పట్టుదలతో అత్యున్నత స్థాయికి ఎదిగారు. ఎంచుకున్న ప్రతి రంగంలో నెంబర్‌వన్‌గా ఎదిగారు. 1974 ఆగస్టు 10న 'ఈనాడు' పత్రిక విశాఖలో ప్రారంభించారు. ఐదు దశాబ్దాలుగా 'ఈనాడు' అనునిత్యం ప్రజా చైతన్యం కోసం పనిచేస్తోంది. రామోజీరావు పత్రికారంగంలో ఉండి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడారు. జిల్లా ఎడిషన్లు తెచ్చి క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలు ప్రస్తావించారు. ఎంతో మంది నటులు, కళాకారులు, జర్నలిస్టులకు జీవితం ఇచ్చారు. మీడియా రంగంలో చేసిన కృషికి అనేక అవార్డులు వచ్చాయి. అచంచలమైన విశ్వాసంతో ఎదిగిన వ్యక్తికి గొప్ప ఉదాహరణ రామోజీరావు. చరిత్రలో ఒకే ఒక ఎన్టీఆర్.. ఒకే ఒక రామోజీ మాత్రమే ఉంటారు.

మార్గదర్శి సంస్థను దెబ్బతీయాలని అనేక ప్రభుత్వాలు ప్రయత్నించాయి. ఏం చేసినా ఆ సంస్థపై నమ్మకాన్ని దెబ్బతీయలేకపోయారు. ప్రియా పచ్చళ్లను 150 దేశాలకు ఎగుమతి చేశారు.

రామోజీ ఫిల్మ్ సిటీని అద్భుతంగా తీర్చిదిద్దారు. కొవిడ్ సమయంలో కూడా ప్రజలకు అండగా ఉన్నారు. వివిధ రంగాల్లో సేవలందించిన వ్యక్తిగా ప్రజలు గుర్తుంచుకుంటారు. చాలా మంది పదవులు ఉంటేనే సేవ చేస్తారు. కానీ, ప్రజా చైతన్యంతో ప్రజలకు మేలైన పరిపాలన, సేవలు అందించవచ్చని నిరూపించిన వ్యక్తి రామోజీరావు. 1982లో ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు 9 నెలల్లో అధికారంలోకి వచ్చారంటే అందులో రామోజీరావు పాత్ర కీలకం. ఎన్నికష్టాలు వచ్చినా భయపడలేదు. ధైర్యంగా ఎదుర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో రామోజీరావు పాత్ర ఎంతో ఉంది. రామోజీరావు నిరంతరం విలువల కోసం బ్రతికారు.. ప్రజల కోసం పోరాటం చేశారు. నవ్యాంధ్రకు ఏ పేరు పెట్టాలా? అని ఆలోచిస్తున్న సమయంలో రీసెర్చ్ చేసి 'అమరావతి' పేరును సూచించారు. ఐదేళ్ల పాటు ఇబ్బందులు ఎదుర్కొన్నా.. ఇక నుంచి అమరావతి దశ, దిశ మారుతుంది. తెలుగుజాతి ఉజ్వల భవిష్యత్తుకు అమరావతి నాంది పలుకుతుంది. తెలుగు భాష, తెలుగు జాతి అంటే ఆయనకు ఎనలేని ఆప్యాయత. పనిచేస్తూ చనిపోవాలని ఆయన కోరుకున్నారు. చివరి రోజుల్లో అదే జరిగింది. ఢిల్లీలో విజ్ఞాన్ భవన్ మాదిరిగా.. అమరావతిలో రామోజీ విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేస్తాం. అమరావతిలో ఒక రోడ్డుకు రామోజీరావు మార్గ్ అని పేరు పెడతాం. విశాఖపట్నంలో చిత్రనగరి ఏర్పాటు చేస్తాం. తెలుగుజాతికి ఆయన చేసిన సేవలకు గానూ తగిన గుర్తింపు రావాలి. ఎన్టీఆర్, రామోజీరావులకు భారతరత్న సాధించడం మన బాధ్యత. రామోజీరావు ప్రజల ఆస్తి. ఆయన స్థాపించిన వ్యవస్థలను భావితరాలకు అందించాలి' అని సూచించారు. సంస్మరణ సభకు వచ్చిన అందరికీ సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈనాడు, రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు, మీడియా దిగ్గజం రామోజీరావు సంస్మరణ సభలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. తాను చూసిన రామోజీరావులో చాలా ప్రత్యేకతలు ఉన్నాయని పేర్కొన్నారు. సినిమాలు చేసే సమయంలో

రామోజీరావుతో ప్రత్యక్ష అనుబంధం లేదని, అయితే 2008లో నేరుగా ఒకసారి రామోజీరావును కలిసి మాట్లాడానని గుర్తుచేసుకున్నారు. 'రామోజీరావు ప్రజల పక్షపాతి... జర్నలిస్టు విలువను కాపాడటంలో ముందున్నారు. ప్రజల కోసం ఏం చేయాలనే అంశాలపైనే ఆలోచించారు. ఆయన విగ్రహం అమరావతిలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు. 2019లో నన్ను లంచ్ మీటింగ్‌కు రామోజీరావు ఆహ్వానించారు. దేశంలో, రాష్ట్రంలో పరిస్థితులు, పత్రికా రంగం గురించి మా మధ్య చర్చ సాగింది' అని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. జనం తాలూకా అభిప్రాయాలే ఈనాడు పేపర్లో ప్రతిబింబిస్తాయని, లంచ్ మీటింగ్ సమయంలో రామోజీరావు వేదనను తాను నేరుగా చూశానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి పత్రిక స్వేచ్ఛ ఎంతో అవసరమో ఈ దేశానికి చాటి చెప్పారని పవన్ కల్యాణ్ కొనియాడారు. అటువంటి వ్యక్తిని ఎన్ని ఇబ్బందులు పెట్టారో అందరికీ తెలుసునని, పేపర్ ఒక్కటే నడపటం చాలా కష్ట సాధ్యం.. కానీ విలువలతో ముందుకు సాగారని ప్రశంసించారు.

# పోలీస్ వ్యవస్థను దిగజార్చిన గత ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

తమ నాయకుడు చంద్రబాబు చెప్పిన ప్రకారం రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తామని చెప్పారు. డీజీపీ, ఇతర ఉన్నతాధికారుల తో సమావేశం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ 12 రోజుల్లో చాలా అంశాలను పరిశీలించా. వైకాపా ప్రభుత్వ హయాంలో పోలీసు వ్యవస్థను నాశనం చేశారు. కేవలం బందోబస్తుకే వాడారు. ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా భర్తీ చేయలేదు. పోలీసు అకాడమీ, గ్రేహౌండ్ అకాడమీ లేదు. కేంద్రం నుంచి నిధులొచ్చినా పోలీసు అకాడమీ నిర్మాణం పూర్తిచేయలేదు. నేటికీ విశాఖపట్నం జిల్లాలోని ఓ పోలీస్‌స్టేషన్ రేకుల షెడ్డులోనే నడుస్తోంది. ఎస్కార్ట్ వాహనాలు కూడా పనిచేయడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. 2014లో ఇచ్చినవే ఇప్పటికీ వాడుతున్నారు. ఠాణాల్లో స్టేషనరీ ఖర్చులకు కూడా గత ప్రభుత్వం నిధులు ఇవ్వలేదని అన్నారు. గంజాయి రవాణా రాష్ట్రంలో బాగా పెరిగింది. నేషనల్ క్రైం రికార్డులో రాష్ట్రాన్ని మూడో స్థానంలోకి తెచ్చారు. గంజాయి నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. ఇప్పటికే ఉపసంఘం ఏర్పాటు చేశాం. 100 రోజుల ప్రణాళిక ఏ విధంగా అమలు చేయాలనేదానిపై చర్చిస్తాం. ప్రజల భాగస్వామ్యంతోనే గంజాయిని అరికట్టేందుకు వీలుంటుంది. మంచి ఆలోచనతో పనిచేస్తే విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చు. ఎలాంటి శిక్షణ లేకుండా సచివాలయాల్లో మహిళా పోలీసులను పెట్టారు. ఏ విధంగా వారు పోలీసు విధులు చేయగలరు?వారిని ఏ విధంగా వినియోగించాలనేదానిపై ఆలోచన చేస్తున్నామని వివరించారు. కలిసి కట్టుగా పనిచేసి పోలీసుల పనితీరులో మార్పు తెస్తాం. ప్రజలు ధైర్యంగా స్టేషన్‌కు వెళ్లి బాధలు చెప్పుకొనేలా భరోసా ఇవ్వాలి. సిబ్బంది ప్రజలతో మర్యాదగా మెలగాలి. రాష్ట్రంలో ఆడపిల్లల అదృశ్యం ఘటనలు చాలా ఉన్నాయి. ఫిర్యాదులతో ఎవరైనా వస్తే వారిని కించపరిచేలా మాట్లాడవద్దు. పోలీసులు అంటే ప్రతిపక్ష పార్టీ నేతల అరెస్టులకే గత ప్రభుత్వం వినియోగించింది. ఇకపై ఫ్రెండ్లీ పోలీసింగ్ రావాలి. సోషల్ మీడియాలో నేటికీ నేను బాధితురాలినే. కొంతమంది ఐపీఎస్ అధికారుల తీరుతో వ్యవస్థకు చెడ్డపేరు వస్తోంది. గత ప్రభుత్వంలో అక్రమ కేసులు పెట్టారు. నాపైనే 23 కేసులు నమోదు చేశారు. అసభ్య పోస్టులపై విచారణ చేసి చర్యలు తీసుకుంటాం. అక్రమ కేసులపై సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. పోలీసులంటే ప్రజల్లో ఒక నమ్మకం, గౌరవం తీసుకొస్తాం. ఏపీలో దిశ చట్టమే లేదు.. ఇక ఆ స్టేషన్ల పేరు కూడా మార్చే ఆలోచన చేస్తాంఅని హోం మంత్రి తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఏడాదికి రూ. 50 కోట్లు చొప్పున రూ.250 కోట్లు పోలీసు శాఖకు రావాలని అన్నారు. ఈ ఐదేళ్లల్లో ఈ నిధులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇప్పుడు జీరో నుంచి తాము పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పేపర్, పెన్ను ఖర్చులకు కూడా గత ప్రభుత్వం నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు. నిధుల కొరత వల్ల పోలీసులకు విధుల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వైసీపీ ప్రభుత్వంలో ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో గంజాయి రవాణాను పోలీసులు నియంత్రణ చేయలేదని, గతంలో సిఐడీ ఎలా పని చేసిందో అందరూ చూశారన్నారు. హోంశాఖకు ఎంత నిధులు అవసరమో ఒక నివేదిక సిద్ధం చేశామని, ప్రాధాన్యత ప్రకారం కేటాయిస్తూ ప్రణాళికలు అమలు చేస్తామన్నారు. నిధుల కొరత వల్ల ఒకేసారి అన్నీ చేయలేమని చెప్పారు. చాలా చోట్ల సిసి కెమెరాలు, ఫ్రింగర్ ప్రింట్ స్కానర్‌లు పని చేయడం లేదని, వైసీపీ ప్రభుత్వం వాటిని అసలు పట్టించుకోలేదని అన్నారు. విశాఖలో సిపి కార్యాలయం తాకట్టులో ఉందని, ఎప్పుడు అప్పుల వాళ్లు వస్తారో తెలియదన్నారు. చంద్రబాబుపై నమ్మకంతో 164 సీట్లు ప్రజలు ఇచ్చారని, మాకు రాష్ట్రం, ప్రజలే ముఖ్యమని.. వారి కోసం పని చేస్తామని స్పష్టం చేశారు. ఇంకా కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు తాకట్టులో ఉన్నాయన్నారు. పోలీసులు నిబంధనలు మేరకు పని చేయాలన్నారు. రాజకీయాలు కావాలంటే బయటకి వెళ్లి ఖద్దరు వేసుకోవాలని సూచించారు. పోలీసు అంటే ప్రజల కోసం పని చేసే వ్యవస్థ అనేలా పని చేయాలన్నారు. మహిళల మిస్సింగ్ కేసులపై దర్యాప్తు చేస్తామని, ఏపీలో ప్రతిఒక్కరూ భద్రతగా, భరోసాగా ఉండేలా చేస్తామని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# మాజీమంత్రి పెద్దిరెడ్డికి భారీషాక్

మొదటిపేజీ తరువాయి..

మొత్తం 31 మంది సభ్యులు ఉన్న ఈ మున్సిపాలిటీలో మరో వారంలోపు మరి కొంత మంది కౌన్సిలర్లు టీడీపీలో చేరికకు రంగం సిద్ధం చేశారు. వైఎస్‌ఆర్‌సీపీ హయాంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చక్రం తిప్పిన పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఆయన పుంగనూరులో చాలా స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు. వైసీపీ అధికారం కోల్పోవడంతో ఇప్పుడు పుంగనూరు వైసీపీ కార్యకర్తలు, నేతలు టీడీపీలో చేరిపోతున్నారు. పెద్దిరెడ్డికి



అత్యంత సన్నిహితుడు అయిన పుంగనూరు మున్సిపల్ ఛైర్మన్ అలీమ్‌బాషాతోపాటు 12 మంది మున్సిపల్ కౌన్సిలర్లు టీడీపీలో చేరిపోయారు. పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ చల్లా బాబు ఆధ్వర్యంలో వీరంతా టీడీపీ కండువాలు కప్పుకున్నారు. మొత్తం 31 మంది సభ్యులు ఉన్న మున్సిపాలిటీలో 25 మందికి పైగా కౌన్సిలర్లు టీడీపీలో చేరికకు రంగం సిద్ధం అయినట్లుగా టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. పుంగనూరు నుంచి వరుసగా గెలుస్తూ వస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నియోజకవర్గాన్ని కంచుకోటగా మార్చుకున్నారు. ప్రత్యర్థి నేత ఎవరైనా సరే దాడులకు గురవ్వాల్సిందే. 2019లో టీడీపీ తరఫున పోటీ చేసిన అనీషా రెడ్డి వేధింపులను భరించలేక కన్నీరు పెట్టుకుని రాజకీయాలకు దూరమయ్యారు. ఆ తర్వాత చల్లా రామచంద్రారెడ్డి ఇంచార్జ్ గా బాధ్యతలు తీసుకుని టీడీపీ కోసం పని చేశారు. ఆయన ఎన్నోసార్లు దాడులకు గురయ్యారు. అలాగే భారత చైతన్య యువజన పార్టీ పెట్టుకున్న మరో నేత బోడె రామచంద్రయాదవ్ పైనా అనేక సార్లు దాడులు జరిగాయి. ఇక చంద్రబాబుపై అంగళ్లు వద్ద రాళ్ల దాడి జరిగిన తర్వాత పుంగనూరు లోకి వచ్చే క్రమంలో ఆయనపై మరోసారి దాడి చేశారు. ఇలాంటి దాడులతో పుంగనూరులో మరొకరు అడుగు పెట్టకుండా చూసుకునేవారన్న విమర్శలు ఉన్నాయి. అయితే ఎన్నికల తర్వాత సీన్ మారిపోయింది. ఆయన పుంగనూరులో అడుగు పెట్టలేకపోతున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన పుంగనూరు వచ్చేందుకు ప్రయత్నించారు. విషయం తెలిసి టీడీపీ నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయనకు పుంగనూరులో అడుగుపెట్టే అర్హత లేదన్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారే అవకాశాలు ఉండటంతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన టూర్ ను వాయిదా వేసుకున్నారు. ఇప్పటి వరకూ ఆయన పుంగనూరులో అడుగు పెట్టలేకపోయారు. మరో వైపు ఆయనకు ముఖ్య అనుచరులుగా ఉన్న వారు పార్టీ మారిపోతున్నారు. మున్సిపల్ చైర్మన్ పీఠం .... టీడీపీ ఖాతాలోకి వెళ్తున్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు.తాను, తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆయన అందరిపై దాడులు చేయడం.. పుంగనూరులోకి రాకుండా చేయడంతో ఇప్పుడు ఆ పార్టీ నేతలు అదే చేస్తున్నారు. టీడీపీ నేతలపై గత ఐదేళ్ల కాలంలో చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కవని.. అన్నింటికి లెక్క తీస్తామని అంటున్నారు. పెద్దిరెడ్డి కూడా వైసీపీ క్యాడర్ ను కాపాడలేని స్థితిలో ఉండటంతో ఎక్కువ మంది పార్టీ మారిపోతున్నారు.

# పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి 14 రోజుల రిమాండ్

మొదటిపేజీ తరువాయి..

పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు పొలిసు అధికారులు. పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేసి ఆయన్ను జైలుకు తీసుకెళ్లారు. ఆయనను జైలుకు తరలించే సాయంలో జైలు బయట, ఆ మార్గంలో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. మొత్తానికి ఆయనను కట్టుదిట్టమైన భద్రత మధ్య జైలు అధికారులు పిన్నెల్లిని జైలు లోపలికి తీసుకెళ్లారు. ఈవీఎం విధ్వంసం, పోలింగ్ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు, కారంపూడి సీఐ నారాయణస్వామిపై దాడి కేసుల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యేకు మాచర్ల కోర్టు 14 రోజుల రిమాండ్ విధించిన సంగతి విధించింది. ప్రస్తుతం పిన్నెల్లి జైలు లోకి వెళ్తున్న ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




# రోడ్ల నిధులు ఎటు దారిమళ్లాయో చెప్పండి?



మొదటిపేజీ తరువాయి..

పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఏడాదిన్నరగా జీతాలు చెల్లించలేదని అన్నారు. ఒక్కో విభాగం లెక్కలు చూస్తుంటే.. వైసీపీ పాలకుల ఆర్థిక అరాచకం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. కొందరు కాంట్రాక్టర్లు బ్లాక్‌లిస్టులో ఉన్నారని, అలాంటి వారికి పనులు ఎలా అప్పగించారని అధికారులపై ఫైర్ అయ్యారు. ఆ కాంట్రాక్టర్లకు ఏ మేరకు బిల్లులు చెల్లించారో వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని సూచించారు. అంతకుముందు.. జల్‌జీవన్ మిషన్‌లాంటి కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ వివరాలు ఇవ్వాలని పవన్ కల్యాణ్ కోరారు. ఈ పథకం ద్వారా వచ్చిన నిధులను గత ప్రభుత్వం వినియోగించుకోలేకపోయిందని మండిపడ్డారు. ఇటీవల డయేరియా కేసులు ఎక్కువగా నమోదు అవుతున్న తరుణంలో.. తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. జల్‌జీవన్ మిషన్ పథకం నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# జులై 1 నుంచి
# పింఛన్ రూ.4 వేలు

- ఏప్రిల్, మే, జూన్ నెల బకాయిలతో కలిపి రూ.7వేలు
- రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు రూ.4400 కోట్లు మంజూరు
- జిల్లాలో 319961 మంది లబ్ధిదారులకు రూ. 218.87 కోట్లు మంజూరు
- పింఛన్ల పంపిణీకి వాలంటీర్లనును వినియోగించడం లేదు
- గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల ద్వారా ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీకి విస్తృత ఏర్పాట్లు
- తిరుమల నుంచే రాష్ట్రంలోని ఆలయాల ప్రక్షాళనకు శ్రీకారం
- ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలకు రూ.5వేల నుంచి రూ.10వేల పెంపునకు ప్రతిపాదన
- రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 27)

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కార్యాచరణ మొదలుపెట్టిందని, ఇందులో భాగంగా జూల్కై నెల 1వ తేదీ నుంచి రూ.వెయ్యి పెంచి రూ.4వేలు ఎన్టీఆర్ భరోసా పింఛను మొత్తం అందించేందుకు అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం నగరంలోని సంతపేటలో గల క్యాంపు కార్యాలయంలో మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో గతంలో ఇస్తున్న 3వేల ఫించన్‌కు రూ.వెయ్యి పెంచి జుల్కై ఒకటో తేదీ నుంచి రూ. 4 వేలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీకి అధికారులు సమాయత్త మవుతున్నారని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛన్ మొత్తం ఏప్రిల్, మే, జూన్ నెలల బకాయిలతో కలిపి జూల్కై 1న రూ.7వేలు పింఛన్ అందించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు గత ప్రభుత్వం రూ. 2700 కోట్లు ఖర్చు చేయగా, తమ ప్రభుత్వం ఈ నెలలో రూ. 4400 కోట్లు రెట్టింపు మొత్తాన్ని పింఛన్లకు మంజూరు చేసిందన్నారు. పింఛన్ల పంపిణీకి వాలంటీర్లను వినియోగించడం లేదని, గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీకి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అధికారం చేపట్టిన మొదటి నెలలోనే ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీ పింఛన్ల పెంపు నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుదేన్నారు. జిల్లాలో 319961 మంది లబ్ధిదారులకు రూ. 218.87 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య, వితంతు, చేనేత, కల్లుగీత, మత్స్యకార, ఒంటరి మహిళలు, డప్పు కళాకారులు తదితర పింఛన్ల మొత్తాన్ని రూ.3 వేల నుంచి రూ.4 వేల రూపాయలకు పెంచుతున్నట్లు చెప్పారు. దివ్యాంగులు, క్షయ వ్యాధిగ్రస్తులకు ఇస్తున్న పింఛన్ ను రూ. 3 వేల నుంచి రూ.6 వేల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. అదేవిధంగా పూర్తి అంగవైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు ఇస్తున్న రూ.5 వేల పింఛన్ ను రూ.15 వేల రూపాయలకు పెంచినట్లు చెప్పారు. కిడ్నీ, లివర్, ట్కెలేట్రల్ ఎలిఫెంటాసిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇస్తున్న ఫించన్ ను రూ.5 వేల నుంచి రూ.10 వేల రూపాయలకు పెంచినట్లు చెప్పారు.

**ప్రజలకిచ్చిన హామీల అమలుకు కార్యాచరణ :** రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీల్కైన మెగా డీఎస్సీ, ల్యాండ్ ట్కెటిలింగ్ యాక్ట్ రద్దు, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ, తొలి విడతలో 183 అన్నా క్యాంటీన్ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్యాచరణ ప్రారంభించినట్లు మంత్రి చెప్పారు. మెగా డీఎస్సీ 2024 ద్వారా భర్తీ చేయనున్న 16 వేల 347 ఉపాధ్యాయ పోస్టుల నియామకానికి (తరువాయి 4లో...)

# ఉపాధి కల్పనలో
# ఏపిఓ మౌనం

కలెక్టర్, డ్వామా పిడి మాట లెక్కచేయని ఏపిఓ
పనులు లేక ఖాళీగా ఉంటున్న గ్రామాలలోని ప్రజల




(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జూన్ 27)

మండలంలో ఉపాధిహామీ ఏపిఓ ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఉపాధి హామీ కల్పించమని ప్రజల కోరిన గాని కల్పించకుండా మౌనం వహిస్తున్న ఏపిఓ, ఫీల్డ్ అసిస్టెంట్లు పని పెట్టడానికి ప్రయత్నించిన ఏపీఓ మాత్రం అందుకు భిన్నంగా పని పెట్టే ప్రసక్తే లేదు మీరు ఎవరు ఆఫీసుకు కూడా రావద్దు అంటూ క్షేత్ర సహాయకులపై వివక్ష చూపిస్తున్నాడు. ఇందుకు కారణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం ఒక కారణమైతే ఉన్నటువంటి క్షేత్ర సహాయకుల్ని తొలగించాలి అనే కోణంలో ఏపీవో ఆలోచిస్తున్నట్లు క్షేత్ర సహాయకులు చర్చించుకుంటు న్నారు. ఉన్నతాధికారి చేష్టలకు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ఏమి చేయాలో తెలియక ఆఫీసుకు రాక పనులు కల్పించకుండా మౌనంగా ఉండిపోయారు. ఉన్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించేం తవరకు పని పెట్టేది లేదని భీష్మించుకు కూర్చున్నాడు అని (తరువాయి 4లో...)

# జిల్లా 38వ కలెక్టర్‌గా
# తమీమ్ అన్సారియా

మీ కోసం అర్జీల పరిష్కారమే అధిక ప్రాధాన్యం
గురువారం బాధ్యతల స్వీకరణ అనంతరం మీడియాతో
నూతన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జూన్ 27)

ప్రజా సమస్యల పరిష్కారానికి ముఖ్యంగా " మీకోసం" అర్జీలను సకాలంలో సహేతుకంగా పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై ప్రకాశం జిల్లాకు 38వ కలెక్టర్‌గా నియమితులైన ఆమె గురువారం ఉదయం (తరువాయి 4లో...)





# సమయపాలన పాటించని
# వెలుగు అధికారులు


అధికారుల కోసం ఎదురుచూపులు
ప్రభుత్వాలు మారిన అధికారుల తీరు మారడం లేదు
కార్యాలయం వైపు కన్నెత్తి చూసే అధికారి కరువు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 27)

ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ అధికారుల తీరు మాత్రం మారడం లేదు. సమస్యలపై పొదుపు మహిళలు వెలుగు కార్యాలయం చుట్టూ తిరిగిపోతున్నప్పటికీ వెలుగు కార్యాలయంలో మాత్రం అధికారులు మాత్రం కనిపించడం లేదు. పొదుపు మహిళల సమస్యలు తీరేది ఎలా అని మహిళలు (తరువాయి 4లో...)

# ఎట్టకేలకు చిరుతను
# బందించిన అధికారులు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 27)

మండలంలోని దేవనగరం సమీపంలో చిరుత కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. అటవీ ప్రాంతంలో ఓ గుంతలో చిరుత చిక్కుకు పోవడంతో అధికారులు దాన్ని పట్టుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేశారు. బోను ఏర్పాటు చేసి పులి కోసం మేకను కూడా అక్కడ ఎర వేశారు. అయితే పులి అటుగా రాకపోవడంతో అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో ఫారెస్ట్ అధికారులు రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు. ఎట్టకేలకు మూడు జిల్లాల ఫీల్డ్ డైరెక్టర్ బి.ఎన్.ఎస్ మూర్తి సహకారంతో చిరుతపులిని అటవీ అధికారులు బందించారు. దీంతో గిద్దలూరు ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# జులై 1 నుంచి పింఛన్ రూ.4 వేలు

మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు. ఎస్జీటీలు 6,371, పీఈటీలు 132, స్కూల్ అసిస్టెంట్‌లు 7,725, టీజీటీలు 1781, పీజీటీలు 286, ప్రిన్సిపాల్‌లు 52 పోస్టులను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ప్రశ్నాపత్రం తయారీ నుంచి ఫలితాల వరకు అత్యంత పారదర్శకంగా పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టిన రోజే తన తొలి సంతకాన్ని మెగా డీఎస్సీ పై చేయడం, తదనంతరం మంత్రి మండలిలో ఆమోదింప చేయడం మా ప్రభుత్వ చిత్తశుద్ధికి తార్కాణమన్నారు. ఆంధ్రప్రదేశ్ భూహక్కు చట్టం 2022 (యాక్టు సంఖ్య 27 ఆఫ్ 2023) రద్దుకు తమ ప్రభుత్వం కట్టుబడి వుందని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం అమలుచేయ తలపెట్టిన ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ ప్రజలను భయాందోళనకు గురిచేసిన విషయం తెలిసిందేనన్నారు. గత ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చే క్రమంలో ఎవరినీ సంప్రదించకుండా ఏకపక్షంగా తీసుకొచ్చినట్లు గుర్తించామని, కొన్ని వివాదాస్పద నిర్ణయాల వల్ల ఈ చట్టాన్ని రద్దు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రతి సంవత్సరం రాష్ట్రంలో 310 ఇంజినీరింగ్ కాలేజీలు, 1400 డిగ్రీ కాలేజీలు, 267 పాలిటెక్నిక్ కాలేజీలు, 516 ఐటీఐ కాలేజీ ల నుండి దాదాపు 4.4 లక్షల యువత ఆయా కోర్సులను పూర్తి చేసుకొని బయటకు వస్తున్నారని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే ప్రభుత్వ సంకల్పంగా ఆంధ్రప్రదేశ్ నైపుణ్య సెన్సెస్-2024 నిర్వహణకు తొలి మంత్రి



మండలిలోనే ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్రం లోని పేదవారి ఆకలి దప్పులను తీర్చే లక్ష్యంతో సబ్సిడీ ధరకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 203 అన్నా క్యాంటీన్ లను పున: ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నామని, తొలి దశలో 183 అన్నా క్యాంటీన్లను ఒకేసారి ప్రారంభించాలని నిర్ణయించినట్లు చెప్పారు. మిగిలిన 20 క్యాంటీన్లను కూడా తదుపరి దశలో ప్రారంభించనున్నట్లు మంత్రి చెప్పారు. విజయవాడలోని డాక్టర్ వైయస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరును డా.ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయంగా పునర్ నామకరణం చేసినట్లు మంత్రి చెప్పారు.

**తిరుమల నుంచే రాష్ట్రంలోని ఆలయాల ప్రక్షాళనకు శ్రీకారం**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల ఆలయం నుంచే రాష్ట్రంలోని ఆలయాల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టినట్లు మంత్రి చెప్పారు. పీఠాధిపతులు, అర్చకులు, పెద్దల సహకారం, ఆలోచనలతో ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణానికి దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 27 వేల ఆలయాలు ఉండగా, అందులో 7వేల పెద్ద ఆలయాలని, శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాణిపాకం, విజయవాడ, సింహాచలం, అన్నవరం, అరసవెల్లి, ఒంటిమిట్ట ఆలయాలు అత్యంత ప్రసిద్ధి చెందినవి మంత్రి చెప్పారు. ఈ ఆలయాల్లో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చెప్పారు. దేవాలయాల్లో ధూప దీప నైవేద్యాల ఖర్చుల నిమిత్తం గతంలో ఇస్తున్న రూ. 5000ను రూ. 10 వేలకు పెంచేలా ప్రతిపాదనలను సీఎం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో బొల్లినేని గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, ఆనం రంగమయూర్‌రెడ్డి పాల్గొన్నారు.

# జిల్లా 38వ కలెక్టర్‌గా తమీమ్ అన్సారియా









ప్రకాశం భవనంలో బాధ్యతలు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, ఎస్పీ గరుడ్ సుమీత్ సునీల్, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఒంగోలు, కనిగిరి ఆర్‌డీఓలు జివి సుబ్బారెడ్డి, జాన్ ఇర్విన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్లోని పలు సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి పనులు, ముఖ్యంగా వెలిగొండ ప్రాజెక్టును వేగంగా పూర్తిచేసేలా ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. జిల్లాలో ఉన్న త్రాగునీరు, ఇతర సమస్యల గురించి క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా అవగాహన పెంచుకొని జిల్లా స్థాయిలో పరిష్కరించగలిగినవి పరిష్కరిస్తూ, మిగతావి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారత కోసం ప్రత్యేక శ్రద్ధ పెడతామన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసి ప్రజలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో జిల్లాను అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషిచేస్తానని ఆమె చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వారికి అన్ని వేళలా అందుబాటులో ఉంటానని చెప్పారు. ఏ తమీమ్ అన్సారియా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న సమయంలో ఆమె భర్త శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్, కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు. కాగా బుధవారం రాత్రి ఒంగోలు ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్‌కు వచ్చిన వీరికి ఇంఛార్జి డిఆర్‌ఓ విశ్వేశ్వరరావు, ఒంగోలు ఆర్‌డిఓ జివి సుబ్బారెడ్డి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

# ఉపాధి కల్పనలో ఏపిఓ మౌనం

ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు వాపోతున్నారు. ఏపీవో ఇప్పటికైనా కూలీలని దృష్టిలో ఉంచుకొని ఉపాధి పనులు కల్పిస్తే కూలీలు ఇంటి వద్ద కాలక్షేపం చేయకుండా పనిచేసుకుంటూ ఇతర గ్రామాలకు వలసలు వెళ్లకుండా ఉంటారు అని గ్రామాల్లోని ప్రజలు కోరుకుంటున్నారు. పార్టీలకి అతీతంగా పనిచేయాల్సిన ఏపీఓ టిడిపి పార్టీకి వెన్నెముకలా ఉంటూ ఉపాధి హామీ పని కల్పించకుండా మండలాన్ని మరింత వెనక్కి నెట్టేలా తన ప్రవర్తన ఉందంటూ గ్రామాలలోని ప్రజలు మరియు సిబ్బంది మాట్లాడుకుంటున్నారు. స్వయాన డ్వామా పిడి గారు పని కల్పించమని చెప్పినా గానీ విని వినట్లుగా రోజులని దాట వేసుకుంటూ కాలయాపన చేస్తూ ఉన్నారు. ఇప్పటికైనా ఉపాధి హామీ కూలీలను దృష్టిలో ఉంచుకొని పని కల్పిస్తే పనులు చేసుకునే టైం లో పనులు చేసుకొని వారికి కేటాయించిన వంద రోజులు పని దినాలు కూలీలు పూర్తి చేసుకునేలా ఏపీవో, ఉపాధి హామీ సిబ్బంది పనులు కల్పిస్తారని ప్రజలు కోరుకుంటున్నారో వేచి చూడాలి.



# సమయపాలన పాటించని వెలుగు అధికారులు

వాపోతున్నారు. వెలుగు కార్యాలయానికి వచ్చిన మహిళలు కార్యాలయంలో అధికారులు లేకపోవడంతో మహిళలు విసుగెత్తిపోతున్నారు. గురువారం వెలుగు దినపత్రిక ప్రతినిధి వెలుగు కార్యాలయానికి వెళ్లగా సమయం ఉదయం 11 గంటలైనా కూడా కార్యాలయం మొత్తం ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. కనీసం ఒక్క సీసీ గాని ఒక్క వివోఏ గాని కార్యాలయంలో లేకపోవడం గమనార్హం. కార్యాలయానికి ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి. ఈ కార్యాలయంలో ఎవరిష్టం వారిదే, ఎవరు ఈ కార్యాలయం వైపు కన్నెత్తి చూడకపోవడమే. వీరి ఇష్టారాజ్యానికి తావుగా మారింది. ఏదైనా సమస్య మీద మహిళలు వచ్చి సార్ ఎక్కడికి వెళ్లారంటే మార్కాపురం మీటింగ్‌కు వెళ్లారు. లేకపోతే ఒంగోలు మీటింగ్ వెళ్లారని చెప్పడం తప్ప మరొక మార్గం లేకుండా పోయిందని మహిళలు అంటున్నారు. ఈ కార్యాలయానికి అధికారులు చట్టపుగా వచ్చి వెళ్లిపోవడమే విశేషంగా మారింది. అధికారులు ప్రజా సమస్యల పరిష్కరించడం లక్ష్యంగా ప్రభుత్వ కార్యాలయంలో ఉండాలి తప్ప, తన సొంత అవసరాలకు కూడా ప్రభుత్వం విధుల్లో ఉండి ఇష్టానుసారంగా వెళుతున్నారని చర్చనీయాంశంగా మారింది. అధికారులు ఇప్పటికైనా పట్టించుకుని వెలుగు సిబ్బందిపై ప్రత్యేకంగా ఉంచాలని సమస్యల పై వచ్చిన పొదుపు మహిళలు కోరుతున్నారు.

# శ్రీగిరి ఆర్జిత సేవల ధర్మకర్త

## ఆలూరు జ్వాలా రామారావు అస్తమయం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 27)**



ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు (78) గురువారం ఉదయం హైదరాబాద్‌లోని స్వగృహంలో పరమపదించారు. ఆలూరు రామ కోటేశ్వర రావు, సీతారామమ్మ దంపతుల పుణ్య గర్భాన జ్వాలా రామారావు జన్మించారు. విద్యాభ్యాసాన్ని ఒంగోలులోనే పూర్తి చేసారు. రోడ్లు భవనాల శాఖలో ఉద్యోగంలో చేరి ఉన్నతాధికారిగా పదవీ విరమణ చేసారు. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం విషయంతో పాటు ఆర్జిత సేవల ధర్మకర్తగా ఆలయాభివృద్ధికి జ్వాలా రామారావు విశేష సేవలందించారు. ఆలూరు జ్వాలా రామారావు మృతి తీరని లోటని శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి లతోపాటు ఆలూరు జై శంకర్, శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ రాజీవ్,శ్రీగిరి దేవస్థానం అర్చకులు, వేద పండితులు, దేవస్థానం సిబ్బంది, పలు రంగాల ప్రముఖులు ఆలూరు జ్వాలా రామారావు మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేసారు. ఆలూరు జ్వాలా రామారావు అంత్యక్రియలు శుక్రవారం హైదరాబాదులో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

# నిరంకుశంగా కార్పొరేట్ స్కూల్

## మేము ఇచ్చిన యూనిఫాం వేసుకోవాల్సిందే

## విద్యార్థులను వేధిస్తున్న కార్పొరేట్ స్కూల్

## పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

**(షణ్ముఖ వెలుగు, కొండపి, జూన్ 27)**

పేద, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందుబాటులో ఉంచాలని విద్య అందించాలని చేసిన ప్రయత్నాలు వృథా అయిపోతున్నాయి. ప్రకాశం జిల్లా తీర ప్రాంత కొండపి నియోజకవర్గం టంగుటూరు, సింగరాయకొండ మండలంలో పేద ప్రజలు వారి పిల్లలకు కార్పొరేట్ విద్య అందించాలని తమ తమ పిల్లల్ని స్థానికంగా మూలగుంటపాడు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో పేరు ఉన్న కార్పొరేట్ స్కూల్లో చేర్పించి పిల్లలతో పాటు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తున్న సందర్భంలో సింగరాయ కొండ, మూలగుంటపాడు గ్రామ పంచాయితీల పరిధిలో నిర్వహిస్తున్న ఒక పేరు పొందిన కార్పొరేట్ స్కూలు యాజమాన్యం, తమ వద్ద విద్యార్జన చేసే విద్యార్థులపై వత్తిడి తెస్తూ యాజమాన్యం తమ స్కూల్ లో విక్రయించే యూనిఫారం కొనుగోలు చేసి వాటినే వేసుకుని రావాల్సిందే నని యాజమాన్యం నిరంకుశంగా వత్తిడి చేయడం తల్లిదండ్రులకు ఆవేదన కల్గిస్తుంది. బహిరంగంగా యాజమాన్యం నిరంకుశ విధానాన్ని ఎత్తి చూపిన, బయటకి చెప్పినా ముందు ముందు చదువు సక్రమంగా ముందుకు సాహదేమో వేధింపులు ఇంకా ఎక్కువ అవుతాయోమో అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. స్థానిక, జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకుని కార్పొరేట్ స్కూల్ యాజమాన్యాల వేధింపుల నుంచి ఆదుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు.

# మార్కాపురం సిఐకి అభినందనలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 27)**

2024 సార్వత్రిక ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించిన పలువురు పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ గరుడ సుమిత్ సునీల్ గురువారం అభినందించారు. ఈ సందర్భంగా మార్కాపురం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లుకు జిల్లా ఎస్పీ అభినందించి, ప్రశంస పత్రాలను అందజేశారు. అదే విధంగా ఎస్పీ మాట్లాడుతూ ఎక్కడ పని చేసిన మంచి ఆఫీసర్‌గా గుర్తింపు పొందారని సీఐ ఆవుల వెంకటేశ్వర్లను ప్రశంసించారు.

ఫొటో నెం. 4

## జింకను వేటాడి చంపిన వేటగాళ్లు అరెస్ట్

(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, జూన్ 27)
తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం వెంగారెడ్డి కండ్రిగ సమీపంలోని చెరువు వద్ద వేటగాళ్లు జంతువులను వేటాడుతున్నారని సమాచారం అందుకున్న అటవీ అధికారులు ఆ ప్రాంతానికి వెళ్లి వెంకటేష్ ,రామకృష్ణ అనే ఇద్దరు వేటగాళ్లను అరెస్టు చేసి వారి వద్ద



నుంచి చంపబడిన చుక్కల దుప్పి, నాటు తుపాకి, మందు గుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సత్యవేడు ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ వన్యప్రాణులను వేటాడడం చంపడం చట్టరీత్యా నేరమని అందుకు కఠిన చర్యలు ఉంటాయని వన్యప్రాణులను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఇలాంటి సమాచారం ఏదైనా ఉంటే తప్పకుండా తమకు అందజేయాలని కోరారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన రెవెన్యూ అసోసియేషన్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 27)
నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తమీమ్ అన్సారీయాని జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు, ఏపీ జెఎసి అమరావతి చైర్మన్ ఆర్.వి.ఎస్. కృష్ణమోహన్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఏపీ జెఎసి అమరావతి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్ రెడ్డి, రెవెన్యూ అసోసియేషన్, జిల్లా కోశాధికారి జె.దానియేలు, కలెక్టరేట్ అధ్యక్షులు ఊతుకోలు శ్రీనివాసరావు, కలెక్టరేట్ కార్యదర్శి, వెంకటేశ్వరరాజు, ఏపీజేఏసీ మహిళా విభాగం అధ్యక్షురాలు జయలక్ష్మి, జిల్లాల డ్రైవర్ల సంఘం అధ్యక్షులు ప్రసన్నాంజనేయ కుమార్, గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సంఘం ఆంజనేయులు, గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఎలిసా, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అధికారుల ముందస్తు చర్యలు

### బెస్తపాలెంలో బ్లీచింగ్, పారిశుద్య పనులు చేయించిన శానిటరి ఇన్‌స్పెక్టర్ మారుతీరావు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 27)
పొదిలిలో ప్రతిరోజు పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా నగర శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీరావు ఆధ్వర్యంలో స్థానిక బెస్తపాలెంలో పారిశుధ్య పనులు చేయించారు. సీజనల్ వ్యాధుల వల్ల పొంచి ఉన్న ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు శుభ్రత పరిశుభ్రత పాటించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. కమీషనర్ ఎల్ .చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు, శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సూచనమేరకు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రతిరోజు పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో బెస్తపాలెంలో తెలుగుదేశం పార్టీ వార్డు కన్వీనర్ బొడ్డుసుబ్బయ్య అధికారులతో దగ్గరుండి పరిశుభ్రత పై పరిశీలించారు.

## విద్యా కానుక కిట్లు పంపిణీ





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జూన్ 27)
మండల పరిధిలోని చిన్నముప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024- 25 విద్యాసంవత్సరానికి గాను విద్యా కానుక కిట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీనివాసులు, విద్యా కమిటీ చైర్మన్ పగ్గాల రామయ్య, గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు డి.హనుమారెడ్డి. ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో మండలంలోని అన్ని పాఠశాలల కంటే అత్యధికంగా మార్కులు సాధించాలని చెప్పారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎం వెలుగొండ స్వామి, నాయకులు దిరిశినం వెంకటేశ్వర్ రెడ్డి, గోరా రంగనాయకులు, బొప్పరాజు పరశురాం, కే శేషయ్య, పి బాల చెన్నయ్య, కే గురుస్వామి, ఎం రమణారెడ్డి, మార్క్ ఉపాధ్యాయులు కే రామ్మోహన్, పివి నారాయణ, పి రమేష్, జి శ్రీకాంత్, ఎం చంద్రశేఖర్, పాల్గొన్నారు.

# ప్రజా సుపరిపాలనే... టీడీపీ ప్రభుత్వ లక్ష్యం

### పార్టీలకతీతంగా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించడమే ధ్యేయం
### అధికారుల పై ఎటువంటి కక్ష సాధింపు చర్యలు ఉండవు
### ప్రజల కనీస అవసరాలు తీర్చడమే టీడీపీ ప్రభుత్వ ఆశయం
### త్వరలోనే పూర్తి స్థాయి సమీక్ష మరోసారి నిర్వహిస్తా
### రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 27)
ప్రజలకు సుపరిపాలన అందించడమే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వ పరిపాలన ఉంటుందని, అందుకు తగినట్లుగానే అధికారులు పనిచేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. గురువారం నెల్లూరు కలెక్టరేట్‌లో హౌసింగ్, రెవెన్యూ, ఎక్సైజ్, మైన్స్, విద్యుత్ శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్‌తో కలసి మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల పనితీరుపై మంత్రి క్షుణ్ణంగా ఆరా తీశారు. అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించడమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని ఘంటాపథంగా చెప్పారు. అధికారులపై ఎటువంటి కక్ష సాధింపు చర్యలు ఉండవని తెలిపారు. ప్రజల కనీస అవసరాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకెళుతున్నామన్నారు. త్వరలోనే మరోసారి పూర్తి స్థాయి సమీక్ష నిర్వహించి ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందాల్సిన సంక్షేమాభివృద్ధిపై చర్చిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఏ ప్రాంతంలోనైనా ప్రజలు సుఖంగా జీవించాలంటే ఆ ప్రదేశంలో రోడ్డు, నీరు, డ్రైన్, కరెంట్ తప్పనిసరిగా ఉండాలని, ఆ దిశగా నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేసే స్థలాల వద్ద చర్యలు చేపడుతామని చెప్పారు. ప్రభుత్వం బడ్జెట్ మంజూరు చేసే అధికారులు పనులు చేసేందుకు వీలుంటుందన్నారు. ఎలక్ట్రసిటీ, మైన్స్‌పై మరోసారి క్షుణ్ణంగా చర్చిస్తామని తెలిపారు. నియమ,నిబంధనల ప్రకారం ప్రజలకు సుపరిపాలన అందించాల్సిన అవసరం ఉందన్నారు. లేఅవుట్స్ వేసేవారు నుడా నియమాలను పాటించాలని సూచించారు. నియమ,నిబంధనలు సరిగా ఉంటే వెంటనే మంజూరు పత్రాలను అందజేస్తామని తెలిపారు. అవకతవకలు జరిగాయని తెలిసిందని దానిపై కూడా మాట్లాడడం జరుగుతుందన్నారు. ఫైనల్ తాము చెప్పేది ఒక్కటేనని, ప్రజలకు సుపరిపాలన అందించడమే తమ ధ్యేయమని, ఎవరిని ఇబ్బంది పెట్టేలా టీడీపీ పరిపాలన ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, నారాయణ విద్యా సంస్థల జీఎం విజయభాస్కర్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రూ.75 కోట్లతో కనిగిరి పట్టణ అభివృద్ధికి ప్రణాళిక

### ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి






(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 27)
కనిగిరి పట్టణాన్ని ప్రాణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తానని కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం కనిగిరి మున్సిపాలిటీ కార్యాలయంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్లో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రంగారావు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చేత ఎక్స్ అఫీషియో సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి పుష్పగుచ్ఛంతో అభినందించారు. తొలుత కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహరెడ్డిని మున్సిపల్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు పుష్పగుచ్ఛంతో శాలువాతో ఘనంగా సత్కరించి ఆహ్వానం పలికారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కౌన్సిలర్లు కనిగిరి పట్టణాన్ని రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి అభివృద్ధి చేసుకుందామని అన్నారు. పట్టణ అభివృద్ధికి రూ.75 కోట్ల రూపాయలతో అవసరమవుతాయని, ఆ నిధులు తప్పక సాధిస్తానని, అదే విధంగా ఇంటింటికీ నీటి కుళాయి, డ్రైనేజ్ కాలువలు, మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా చేస్తానన్నారు. కనిగిరి వెనుకబడిన ప్రాంతం కనుక ప్రత్యేక నిధులు ద్వారా పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మున్సిపల్ వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, కమిషనర్ రంగారావు, వార్డ్ కౌన్సిలర్స్ కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగులందరికీ 1వ తేదినే జీతాలు ఇవ్వాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 27)
ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, పెన్షనర్లు, స్కీం వర్కర్లందరికి ప్రతి నెలా 1వ తేదీనే జీతాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాలం సుబ్బారావు, యం.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో విద్యా, వైద్య, విద్యుత్, వ్యవసాయ ఇతర శాఖల్లోని కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 2నెలల నుండి 17 నెలల తరబడి జీతాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పర్మినెంట్ ఉద్యోగులకు ప్రతినెలా 20వ తేదీ వరకు జీతాలు అందటం లేదన్నారు. నెలంతా పనిచేయించుకొంటున్న ప్రభుత్వం 1వ తేదీ జీతాలు ఇవ్వాల్సిన బాధ్యతను విస్మరిస్తుందన్నారు. ఫలితంగా సమగ్ర శిక్షలోని పలు విభాగాలకు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి, విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు 3 నెలల నుండి 17 నెలల వరకు జీతాలు పెండింగ్‌లో ఉండటంతో కేవలం జీతాలు మీద ఆధారపడి జీవించే ప్రభుత్వం ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు రాకపోవడంతో ఇంటి అద్దెలు, పాలు, కిరాణా బిల్లులు, విద్యా, వైద్య అవసరాలకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ మనోవేదనకు గురవుతున్నారన్నారు. మరొక వైపున పెన్షనర్లకు 1వ తేది జీతాలు రాకపోవడంతో అత్యవసర మందులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం నాయకత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, స్కీం వర్కర్లకు ప్రతినెలా 1వ తేదీనే జీతాలు ఇవ్వాలని, విద్యా, వైద్య, వ్యవసాయ, ఇతర ప్రభుత్వ శాఖల్లోని కాంట్రాక్ట్ ఉద్యోగులు పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు.

## ఘనంగా గంగుపల్లెలో శ్రీ పట్టాభి సీతారామ స్వాముల వారి కళ్యాణ మహోత్సవం

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జూన్ 27)
మండలంలోని మీర్జా పేట పంచాయతీలో ఉన్న కారుమాను పల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ పట్టాభి సీతారామ స్వాముల వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఆలయ కార్యనిర్వాహక బృందం, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం 8 గంటలకు శాస్త్ర యుక్తంగా వేద పండితులతో పంచామృతాభిషేకం, అర్చన, అష్టోత్తరం, శతనామావళి తదితర పూజా కార్యక్రమాలు, 9.45 నిమిషాలకు శాంతి కళ్యాణం, సాయంత్రం 6 గంటలకు అశ్వ వాహనం పై గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టుపట్టు గ్రామాల్లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి, వారి భక్తిని చాటుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక బృందం, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



# స్టూడెంట్ కిట్టు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 27)
గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు దూదేకుల కాసిం అధ్యక్షతన స్టూడెంట్స్ కిట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, పాఠశాల చైర్మన్ బత్తుల పెద్ద గురవయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథి అంగిరేకుల ఆదినారాయణ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాఠశాలలో అధునాతన సౌకర్యాలతో విద్యార్థులకు ఎంతో అనుభవం కలిగిన అధ్యాపకులచే బోధన జరుగుతుందని, ప్రతి ఒక్క విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు సమయానుసారం హాజరవుతూ తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని పేర్కొన్నారు. పాఠశాల నందు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందజేయుచున్న స్టూడెంట్ కిట్ ప్రతి ఒక్క విద్యార్థి వారికి ప్రభుత్వం వారిచే సరఫరా చేయబడిన నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ తదితర వస్తువులను జాగ్రత్తగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ పాఠశాల ఎంతో చరిత్ర కలిగి ఎందరికో ఉన్నత జీవితాన్ని కల్పించిందని ఇందులో చదువుకోవడమే ఒక గొప్ప అవకాశం అని తెలిపారు. పాఠశాలలో ఎంతో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని మీ భవిష్యత్తుకు మంచి మార్గాలు చేస్తారని పేర్కొన్నారు. పాఠశాలకు అన్ని రకాలుగా చేయూత నందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా

## కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి
## సమస్యల పరిష్కారానికి సత్వరమే స్పందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఆదర్శ పాఠశాల అధ్యాపకులు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 27)

కనిగిరి ఆదర్శ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలియజేశారు. కనిగిరి ఎమ్మెల్యేగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎన్నికైన వెంటనే తొలి ప్రాధాన్యతగా ఆదర్శ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టిన విషయం విధితమే. పాఠశాల ప్రిన్సిపల్ వివి రమణయ్య, ఎస్ఎంసి చైర్మన్ గోపిశెట్టి బాల చెన్నారావు, అధ్యాపకులు గురువారం ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతుల లేని కారణంగా విద్యార్థినీ విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి వారు తీసుకువెళ్లడం జరిగింది. రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందని, మౌలిక వసతుల కల్పన కు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల రెన్యువల్ ప్రొసీడింగ్ ఇవ్వని కారణంగా వేతనాలు అందే పరిస్థితి లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సంబంధిత శాఖ జెడి దృష్టికి ఎమ్మెల్యే తీసుకువెళ్లడం జరిగింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లి ఆదర్శ పాఠశాలల కాంట్రాక్టు అధ్యాపకుల రెన్యువల్ ప్రొసీడింగ్స్ ఇచ్చేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అత్యుత్తమ ఫలితాలను సాధించేలా అధ్యాపకులు కృషి చేయాలని, విద్యార్థుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తాను ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కిషోర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# అచ్చయ్య అంత్యక్రియలకు ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 27)

పొదిలి నగర పంచాయతీలోని బాప్టిస్ట్ పాలెంలో స్వర్గస్తులైన వేల్పుల అచ్చయ్య అంత్యక్రియలకు వారి కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు పొదిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రూ.5000లను ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ డైరెక్టర్‌లు కాటూరి పెదబాబు, సామంతపూడి నాగేశ్వర రావు, కన్వీనర్ కె. యల్లమందా రెడ్డి, అధ్యక్షులు కల్లం సుబ్బారెడ్డి, సెక్రటరీ తానికొండ వెంకట్రావు, ఉపాధ్యక్షుడు అశోక్ బండి, వేల్పుల దాస్, తదితరులు పాల్గొన్నారు.

# 30వ తేదీన షిరిడి సాయి 17వ వార్షికోత్సవం

(షణ్ముఖ వెలుగు, అర్ధవీడు, జూన్ 27)

మండల కేంద్రమైన అర్ధవీడు నందు ఈ నెల 30వ తేదీన షిర్డి సాయిబాబా దేవస్థానం 17 వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు షిర్డి సాయిబాబా సేవా సమాజ్ కార్య నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 30వ తేదీ ఉదయం 9 గంటల నుంచి పూజ కార్యక్రమం, అభిషేకము, భజన కార్యక్రమాలు నిర్వహించబడినని వారు తెలిపారు. మధ్యాహ్నం హారతి కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమాలు జరుగుతుందని తెలిపారు. మండలంలోని భక్తులు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేత





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 27)

డాక్టర్ చాపల వంశీకృష్ణ సహకారంతో ఒంగోలు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో కొత్తపట్నం పల్లెపాలెం గ్రామంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ గురువారం ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ఫోటోలతో ప్రత్యేకంగా తయారు చేసిన నోటు పుస్తకాలు అందించారు. గ్రామంలో విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిలో భాగంగా 2024 – 25 విద్యా సంవత్సరానికి సంబంధించి గ్రామంలో ఉన్న మూడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులందరికీ ఈ విద్యా సంవత్సరానికి సరిపడ అన్ని రకాల నోటు పుస్తకాలను అందించారు. విద్యార్థులను ప్రోత్సహించడం కోసం గత విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల ఫోటోలను ఈ నోటు పుస్తకాల కవర్ పేజీ మీద అందంగా ముద్రించి ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా కొత్తపట్నం పల్లెపాలెం నార్త్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈ సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ చాపల వంశీ కృష్ణ మాట్లాడుతూ పేదరికాన్ని జయించడానికి చదువే ఆయుధమని, చదువుతోనే అభివృద్ధి సాధ్యమని బలంగా నమ్మి "అందరూ చదవాలి – అందరూ ఎదగాలి" అనే ఉద్దేశంతో గ్రామంలో విద్యాభివృద్ధి కోసం 2015 నుండి వివిధ విద్యా సంబంధిత కార్యక్రమాలను చేపట్టి ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఉప విద్యాశాఖ అధికారి అనిత రోజా రాణి మాట్లాడుతూ గ్రామంలో డాక్టర్ చాపల వంశీ కృష్ణ దంపతులు విద్యాభివృద్ధికి చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో హైరిస్క్ ప్రెగ్నెన్సీ స్పెషలిస్ట్ డాక్టర్ చాపల శాంత కుమారి, శ్రీరామ్ బాల సంస్కార కేంద్రాల కోఆర్డినేటర్ చాప్ల వినుకొండయ్య, మండల విద్యా శాఖాధికారి పద్మావతి, హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీదేవి, మూడు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మస్తాన్, కృష్ణ ప్రసాద్, తిరుమలాబి, ఉపాధ్యాయులు కొక్కిలిగడ్డ సుబ్బా రావు, నాగేశ్వర రావు, విద్యార్థులు, గ్రామ కాపు పోతురాజు, ప్రజలు, హాస్పిటల్ సిబ్బంది నాగరాజు, శ్యామ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వరకే రాజకీయం

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 27)

ఎన్నికల వరకే రాజకీయాలని అనంతరం అందరూ కలిసి మాచర్ల పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాలని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మాచర్ల పట్టణంలోని పురపాలక సంఘం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో నిర్వహించిన సాధారణ సమావేశానికి హాజరై పేదవాడి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ మరమ్మత్తులకు మరియు ఒకటవ వార్డు నుంచి 31 వ వార్డు వరకు మున్సిపాలిటీ వాటర్ పైపు లేని పట్టణ శివారు ప్రాంతాలకు వాటర్ ట్యాంకుల ద్వారా నీరు అందించే ఈ రెండు అంశాలను కౌన్సిల్ తో కలసి ఆమోదించారు. అనంతరం కౌన్సిల్ సభ్యులు ప్రతిపాదించిన కొన్ని అంశాలపై కమిటీ ద్వారా చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. మాచర్ల పట్టణం లోనే డెంగ్యూ వ్యాధి అధిక కేసు నమోదు వస్తున్నాయని తన దృష్టికి వచ్చిందని సానిటరీ విభాగం వారు దోమలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ని కోరారు, అతి త్వరలోనే బుగ్గ వాగు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా పట్టణంలోని ప్రతి ఇంటికి పైపులైన్ ద్వారా మంచి నీటిని అందిస్తామన్నారు మాచర్ల పట్టణానికి ,వెల్దుర్తి ,మాచర్ల మండలం, దుర్గి, చింతల తండ, మండలాల నుండి అత్యధిక సంఖ్యలో మహిళలు తమ కుటుంబాల కోసం వస్తూ ఉంటారని వారికి కనీస మరుగుదొడ్లు లేవని వాటి దృష్టిలో ఉంచుకొని వీలైనంత తొందరలో పట్టణంలో మరుగుదొడ్లు నిర్మించాలని అన్నారు, కౌన్సిల్ సమావేశం అనంతరం కౌన్సిలర్లు మొత్తం జూలకంటి బ్రహ్మానంద రెడ్డిని గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ చిన్న ఏసోబు, కౌన్సిలర్లు మదర్ సాహెబ్, రామిరెడ్డి, నరసింహారావు, సుభాని, మున్సిపల్ కమిషనర్ వెంకట దాసు, మున్సిపల్ ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జూన్ 27)

పశ్చిమ ప్రకాశం ఆశాజ్యోతైన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టీసీఎచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీనీయర్ అసిస్టెంట్ ప్రసాద్ కు అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన సాగు సాయం రైతుకు రూ.20 వేల ఈ ఖరీఫ్ సీజన్లోనే అందించేందుకు కృషి చేయాలని అన్నారు. గత రబీ హయాంలో ప్రభుత్వం సేకరించిన ధాన్యం బకాయాలను రైతాంగానికి వెంటనే చెల్లించాలన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలన్నారు. ఖరీఫ్ సాగుకు అవసరమైన పచ్చి రొట్టె విత్తనాలు, వరి, వేరుశనగ, కంది తదితర విత్తనాలను 90 శాతం సబ్సిడీపై రైతులకు అందించాలన్నారు. అటవీ జంతువుల దాడిలో మరణించిన రైతు కుటుం బాలకు రూ.15 లక్షలు, గాయపడిన వారికి రూ. 5 లక్షలు ఎక్స్ గ్రేసియా చెల్లించాలన్నారు. నష్టపోయిన ఆహార పంటలకు ఎకరాకు రూ.30 వేలు, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.75 వేలు, ఉద్యానవన పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. గత సంవత్సరం రబీ కాలంలో కరువు వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి, పంటల బీమా నిధులు విడుదల చేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలన్నారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మన్నే సాంబశివరావు, రైతులు మొగిలి వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 30న ఆదోని వామ్, అవోపా ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

## కరపత్రం విడుదల చేసిన ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు నగేష్ కాకుబాళ్

(షణ్ముఖ వెలుగు, ఆదోని, జూన్ 27)

ఆదోని, వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ (వామ్), ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్,( అవోపా) సంయుక్త ఆధ్వర్యంలో, శాంతిరామ్ హాస్పిటల్, ఆరోగ్య శ్రీ, సౌజన్యంతో జూన్ 30వ తేదీ ఆదివారం ఆదోని అరుణ్ జ్యోతి నగర్‌లోని, శ్రీ హరళయ్య స్వామి గుడిలో తను శిబిర దాతగా డాక్టర్ల సలహా మేరకు అవసరమైన వారికి ఉచిత , కంటి ఆపరేషన్లు చేయించనున్నట్లు ఎన్నారై ,ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు నగేష్ కాకుబాళ్ తెలిపారు. వామ్ వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదోని పట్టణ వామ్,అవోపా అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా మాట్లాడు కంటికి సంబంధించిన పరీక్షలు విధంగా చేసి, డాక్టర్ల సిఫారసు మేరకు ఉచిత కంటి ఆపరేషన్లు (ఆరోగ్యశ్రీ సహకారంతో)నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఉచిత శిబిరం యొక్క కరపత్రం విడుదల చేసారు. కంటి పరీక్షలు ఆదోనిలో నిర్వహించిన అనంతరం ఆపరేషన్లు అవసరమైన వారికి డాక్టర్ల సలహా మేరకు నంద్యాల శాంతిరాం హాస్పిటల్ నందు ఉచిత ప్రయాణ సౌకర్యంతో చేయించడం జరుగుతుందన్నారు. నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపాలనే సంకల్పంతో గతంలో కూడా వందల మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడంతోపాటు సంతానం లేని వారికి ఉచిత వైద్య పరీక్షల శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని శిబిరం దాత కాకుబాల్ నగేష్ గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని కంటి చూపు సరిగా లేనివారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పత్రికా సమావేశంలో వ్యామ్, ఆవోపా అధ్యక్ష కార్యదర్శులు వంకదారు శ్రీనాథ్ గుప్తా, నాయకంటి రఘు, కోశాధికారి యాతగిరి వెంకటేశ్వర్లు, డాక్టర్ రంజిత్ కుమార్, వామ్, ఆవోపా మహిళా విభాగ్ అధ్యక్ష, కార్యదర్శులు వంకదారు మమతశ్రీ, నాయకంటి శ్రీదేవి, దండల అనూష, తదితరులు పాల్గొన్నారు.



## ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్‌ను కలిసిన ఎంపీ వేమిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 27)
నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం సాయంత్రం పలువురు లోక్సభ ఎంపీలతో ఢిల్లీలోని ఆస్ట్రేలియన్ హై కమిషనర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్ కు పుష్పగుచ్చం అందించి సత్కరించారు. అనంతరం ఆయనతో విపిఆర్, భేటీ అయి పలు అంశాలపై చర్చించారు.

## శ్రీరంగాపురంలో వేముల వారి జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, , జూన్ 27)
శ్రీరంగాపురంలో గ్రామంలో వేముల వారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరంగాపురం ఇరిగినేని కాలనీలో జన్మదినవేడుకలు ఘనంగా నిర్వహించారు. వేముల హరికృష్ణ కుమార్తె స్పందన జన్మదిన తొలి వేడుకకు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి నాయకు గాయం తిరుపతిరెడ్డి, టిడిపి యూత్ లీడర్ రామకృష్ణ, రవి, నారాబోయిన వెంకటయ్య, నారబోయిన కొండయ్య, నాగేశ్వరరావు, తుపాకుల యోగయ్య, మాసిపోకు చిన్న, బత్తుల బాలయ్య, పాలడుగు నాగేశ్వరరావు, దేవేండ్ల వెంకటేశ్వర్లు, కామనబోయిన రోసియా, శ్రీ రంగాపురం గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్‌కు న్యాయవాది వరికూటి ఆర్థిక సహకారం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 27)
ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా ఆశా వర్కర్స్ శిక్షణ తరగతులు జూన్ 30, జులై 1 తేదీల్లో పొదిలిలో జరుగుతున్న సందర్భంగా ప్రకాశం జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాఘవమ్మ, ప్రకాశం జిల్లా కార్యదర్శి కల్పన పొదిలి మండలం ఆశా వర్కర్స్ నాయకురాలు పద్మ మర్యాదపూర్వకంగా కలిసి తమ వంతు సహకారం అందించవలసిందిగా కనిగిరి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త, ప్రకాశం జిల్లా జనసేన నాయకులు లాయర్ వరికూటి నాగరాజును కోరగా, రూ.10 వేల ఆర్థిక సహకారం అందించి శిక్షణ తరగతుల హాజరయ్యే వారికి భోజన సదుపాయం కల్పించారు.

## తెల్లరాయి స్టాక్ ను పరిశీలించిన జిల్లా మైనింగ్ విజిలెన్స్ ఏడి



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జూన్ 27)
మండలంలోని కొలపనాయుడు పల్లి గ్రామంలో ఉన్న తెల్లరాయి స్టాక్ పాయింట్ నిల్వలను గురువారం జిల్లా మైనింగ్ విజిలెన్స్ ఏడి బాలాజీ నాయక్ తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఓ ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ తెల్లరాయి స్టాక్ పాయింట్ అనుమతులు పొందిన పెనుసిల లక్ష్మీ నరసింహస్వామి మినరల్స్ యజమానివై శుభరత్నమ్మకు సంబంధించి 1200 టన్నుల తెల్లరాయి నిల్వ ఉంచిన స్టాక్ పాయింట్‌ను పరిశీలించారు. ఎండియల్ అనుమతి పొందిన పత్రాలతో రికార్డులను పరిశీలించి జిల్లా అధికారులకు నివేదిక ఇస్తామని తెలియజేశారు.

# నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ కె ఆరీఫ్ హాఫీజ్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 27)
ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో చోటు చేసుకున్న, పెండింగ్ గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలలో విచారణ గురించి సర్కిల్ వారీగా అధికారులతో సమీక్షించారు. దర్యాప్తు పెండింగ్ ఉన్న గ్రేవ్ కేసులపై సత్వర పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని, పారదర్శకంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశాలు. సీడీ ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. మిస్సింగ్ కేసులను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వెంటనే చేధించాలని ఆదేశాలు జారీ చేశారు. మహిళలు, బాలికలు, వృద్దులు తప్పిపోయిన కేసులలో వెంటనే ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాలి. ట్రేసింగ్‌లో ఏహెచ్‌టీయూతో సమన్వయం చేసుకుంటూ సీసీఎస్ సైబర్, ఐటీకోర్ టీం సిబ్బంది సహకారంతో సీటీఎన్ఎస్, ఐసీజేఎస్, ఐటీఎస్ఎస్‌వో సిబ్బంది సహకారంతో మొదలైన సాంకేతికత ఆధారంగా శోధించాలన్నారు. హత్య, పోక్సో కేసులలోని ముద్దాయిలపై తప్పక షీట్స్ ఓపెన్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జూన్ 29న జరగనున్న నేషనల్ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర, శాశ్వత మరియు ఆమోదయోగ్యమైన పరిష్కారం లభిస్తుందన్నారు. భారత ప్రభుత్వం ప్రస్తుత సమాజానికి అనుగుణంగా మార్పులు చేసి వాటి స్థానాలలో భారతీయ న్యాయ సంహిత భారతీయ నాగరిక సురక్ష సంహిత , భారతీయ సాక్ష్య అధినియం అను నూతన చట్టాలలో మార్పులు, చేర్పులను క్షుణ్ణంగా వివరించి, సందేహాలను ఎస్పీ నివృత్తి చేశారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా చేధించి, రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. పగటి పూట,రాత్రి వేళ గస్తీలను పటిష్టంగా అమలుపరచాలని, వాహనాల తనిఖీలు ముమ్మరంగా నిర్వహించి అనుమానిత వ్యక్తులపై దృష్టి సారించాలని ఆదేశాలు ఇచ్చారు. రౌడీ షీటర్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశాలు ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు నేషనల్ హైవే, స్టేట్ హైవేలందు హైవే మొబైల్స్ ద్వారా ట్రాఫిక్ క్రమబద్ధీకరించడంతో పాటు, బ్లాక్ స్పాట్ల వద్ద అవసరమైన వార్నింగ్ సిగ్నల్ లైట్లు, సూచిక బోర్డులను, స్టాపర్లను ఏర్పాటు చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలి. చైన్ స్నాచింగ్స్ జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అవసరమైన చోట సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ , నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పోక్సో, రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డిపిఓకు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్‌బిడబ్ల్యు, ఎన్‌డిపిఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశం నందు జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్), (క్రైమ్స్), లీగల్ అడ్వైజర్, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కవాతు సభను జయప్రదం చేయాలి

### ఎంఎస్‌పి మార్కాపురం నియోజకవర్గం ఇన్‌చార్జి పందిటి కాశీరావు మాదిగ



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 27)
జులై 7వ తేదీన వరంగల్లో జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కవాతు సభను జయప్రదం చేయాలని మార్కాపురం నియోజకవర్గ ఎంఎస్ పి ఇన్చార్జి పందిటి కాశీరావు మాదిగ కోరారు. గురువారం పొదిలిలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాలను అనుసరిస్తూ వరంగల్ కేంద్రంగా జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతు లక్షల సంఖ్యలో మాదిగ విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ మాట్లాడుతూ వరంగల్ లో జరుగు మాదిగల ఆత్మగౌరవ కవాతు ను విజయవంతం చేయుటకు జిల్లా స్థాయిలో నియోజకవర్గం స్థాయిలో మండల స్థాయిలో గ్రామ స్థాయిలో ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి కమిటీలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మండలం ఎంఎస్‌పి నాయకులు సింగిపోగు పోలయ్య మాదిగ, సింగిపోగు శ్యామ్ మాదిగ, పొదిలి మండల ఎంఆర్పిఎస్ ఎంఎస్పి నాయకులు ఆదిమూలపు రవి మాదిగ, గంగవరపు నాగులు మాదిగ, పందిటి రవీంద్ర మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీకేపీ కళాశాలలో అడ్మిషన్‌లు పునరుద్ధరించాలి

### సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన యూటీఎఫ్ నాయకులు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 27)
వెనుకబడ్డ పశ్చిమ ప్రకాశంలోగల మార్కాపురంలోని ఎస్‌వికేపి ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలలో ఇంటర్మీడియట్, డిగ్రీ అడ్మిషన్లను చేర్చుకోవాలని స్థానిక సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి విజయ్ మాట్లాడుతూ 1964 నుంచి ఎయిడెడ్ కళాశాలగా కొనసాగుతు న్నదన్నారు. అప్పటినుంచి ప్రస్తుతం వరకు యూజీసీ, ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతో ఈ కళాశాలలోని మౌలిక సౌకర్యాలను బోధన, బోధనేతర సిబ్బందిని ఏర్పాటు చేశారన్నారు. ఈ కళాశాలలో నేటికీ పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తున్నదన్నారు. మార్కాపురం ప్రాంతంలోని దాదాపు 5 మండలాల నుంచి పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఈ కళాశాలలోని ఇంటర్మీడియట్ , డిగ్రీ కోర్సులలో చేరి ప్రభుత్వం నిర్ణయించిన అతి తక్కువ ఫీజులతో చదువుకునేవారన్నారు. ఈ కళాశాలలోని ఎయిడెడ్ కోర్సులలో 2019-20 విద్యా సంవత్సరం వరకు మాత్రమే అడ్మిషన్లను చేర్చుకోవడం జరిగిందన్నారు. ఆ తర్వాతి సంవత్సరం నుంచి కళాశాల యాజమాన్యం, సిబ్బంది పేద బడుగు , బలహీన వర్గాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అడ్మిషన్లను నిరాకరిస్తున్నారు. అడ్మిషన్ల కోసం విద్యార్థులు కళాశాలలో సంప్రదించగా అడ్మిషన్లను మా కళాశాలలో చేర్చుకోవడం లేదని, మీరు ఇతర ప్రైవేటు కళాశాలలో చేరమని ఉచిత సలహా ఇచ్చి పంపడం పరిపాటిగా మారిందన్నారు. దీంతో విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలోనీ అధిక ఫీజులను చెల్లించే స్తోమత లేకపోవడంతో చదువులు మధ్యలోనే ఆపేస్తున్నారన్నారు. ఎన్నో లక్ష్యాలతో ఏర్పాటైన ఈ ప్రభుత్వ ఎయిడెడ్ ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలో గత రెండేళ్ల నుంచి విద్యార్థులు లేకున్నా ఎయిడెడ్ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది (పర్మినెంట్ సిబ్బంది) విద్యార్థులను చేర్చుకుందామనే ఆలోచనలో లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విద్యా సంవత్సరం (2024 -25) నుంచి ఎస్వీకేపీ ఎయిడెడ్ కళాశాలలో ఇంటర్మీడియట్, డిగ్రీ కోర్సులలో విద్యార్థులను చేర్చుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. లేదంటే ఈ విద్యా సంవత్సరం నుంచే నూతనంగా ప్రభుత్వ ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలను ప్రారంభించి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అడ్మిషన్లు చేరేలా చర్యలు చేపట్టాలన్నారు.




## రెండు రివార్డులు, ప్రశంసా పత్రాలు అందుకున్న పొదిలి ఎస్ఐ జి కోటయ్య







(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 27)
జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ చేతుల మీదుగా పొదిలి పట్టణ ఎస్ఐ జి కోటయ్య రెండు రివార్డులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎలక్షన్ విధులలో శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రజలతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు శాంతి భద్రతల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు పలు సూచనలు చేస్తూ పొదిలి మండలంలో ఎలక్షన్ ప్రక్రియను ప్రశాంతంగా జరిగే విధంగా చూసినందుకు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డును ప్రకటించారు. అదే విధంగా 2017వ సంవత్సరంలో అర్ధవీడు పోలీస్ స్టేషన్లో పాపినేనిపల్లి గ్రామంలో జరిగిన హత్య కేసులో కేసు నమోదు చేసి దర్యాప్తు అధికారికి సహకరించిన విషయంలో ఆ కేసులో ముద్దాయికి జీవిత ఖైదు పడింది. ఆ కేసులో దర్యాప్తు అధికారికి సహకరించి ముద్దాయికి జీవిత ఖైదీపడటంలో ముఖ్య పాత్ర పోషించిన అప్పటి అర్ధవీడు ఎస్ఐ జి కోటయ్య జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## యువ వ్యాపారవేత్త మదన్ రాజుకు రాజకీయ ప్రముఖుల జన్మదిన శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, జూన్ 27)
తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం రాచకండ్రిగలో, యువ వ్యాపారవేత్తగా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించిన, ఆదర్శనీయుడు మదన్ రాజు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని బుధవారం స్థానిక టీడీపీ నాయకులు యుగంధర్ రెడ్డి, విష్ణులు, ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదయపాళెం మండల పరిసర ప్రాంతాల్లో వ్యాపార అభివృద్ధికి ఎంతగానో కృషిచేస్తున్న మదన్ రాజుకు దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ తోడై ఉండాలని కోరారు.

## రోగి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న గునుపూడి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 27)
పొదిలి సంఘం డైరీ పార్లర్ మనోహర్ సోదరుడు మనోజ్‌కు కొన్ని రోజుల క్రితం ప్రమాదం జరిగింది. సమాచారం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ పొదిలి ఉడుముల హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మనోజ్‌ను సందర్శించి పరామర్శించారు. వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మనోజ్ త్వరగా కోలుకుని ఇంటికి రావాలని గునుపూడి భాస్కర్ ఆకాంక్షించారు. గునుపూడి భాస్కర్ వెంట పొదిలి మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలానీ, తదితరులు ఉన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలలో పొదిలి శ్రీ వివేకానంద విజయకేతనం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 27)
ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలలో 464(ఎంపీసీ)ఎస్కే రబ్బానీ ముస్కాన్ రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ ను, పొదిలి పట్టణ స్థాయి లో ప్రథమ స్థానం సాధించింది. ఎంపీసీ గ్రూప్ లో ఎన్ పూజిత (463), కే సాయి కృష్ణారెడ్డి(462)షేక్ మిస్బా హురైరా(459) సాధించారు. బైపైసీ ప్రథమ సంవత్సరం లో ఆర్ మధురాగిణి (434), జి మనస్విని (428), కే ఆదిలక్ష్మి (428),షేక్ సైనూర్ మిఫ్రీన్ (427) సాధించారు. సీఈసీ లో ఏమ్ కావ్య (449), పి అరవింద (446) సాధించారు. అత్యధిక మార్కులు సాధించి పొదిలి శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు కెవి రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎం కృష్ణ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భవనం శ్రీనివాసరెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులకు అభినందించారు.

# క్షణాల్లోనే ముఖాన్ని మెరిపించే ఫేస్‌ప్యాక్..

మొటిమలు, మచ్చలు లేని ముఖాన్ని చాలా మంది కోరుకుంటారు. దీని కోసం రాత్రిపూట పడుకునే ముందే కొన్ని పనులు చేయాలి. దీని వల్ల మంచి రిజల్ట్స్ ఉంటాయి. అందులో ముఖ్యంగా మేకప్ క్లీన్ చేసి ముఖాన్ని వాష్ చేసుకోవడం వల్ల స్కిన్ రీఫ్రెష్‌గా ఫీల్ అవుతుంది. ఆ తర్వాత్ ఎక్స్‌ఫోలియేట్ చేసి ఓ మాస్క్ కూడా వేయాలి. ఆ మాస్క్ ఏంటి? ఎలా తయారు చేయాలి? ఏమేం పదార్థాలు కావాలో తెలుసుకోండి.

**పసుపు..**పసుపుని చాలా మంది ఫేస్‌ప్యాక్స్‌లో వాడతారు. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు, కర్కుమిన్ చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి. దీనిని రాయడం వల్ల చర్మ మంట తగ్గడమే కాకుండా చర్మం యవ్వనంగా మెరుస్తుంది.





**చర్మాన్ని మెరిపించే స్క్రబ్..??**

**రోజ్ వాటర్..**రోజ్ వాటర్ కూడా మంచి టోనర్. దీనిని వాడడం వల్ల చర్మం మెరుస్తుంది. రోజ్ వాటర్‌లో యాంటీ ఏజింగ్ గుణాలు ఉన్నాయి. దీనిని రాత్రిపూట ముఖానికి రాస్తే చర్మం క్లీన్ అవుతుంది. దీని వల్ల నల్లని వలయాలు దూరమవుతాయి.

**మొటిమలు, మచ్చలు తగ్గట్లేదా.. ఈ ప్రోడక్ట్స్ వాడండి..?**

**అలోవెరా జెల్..**


అలోవెరా జెల్ స్కిన్‌కి కావాల్సిన హైడ్రేషన్‌ని అందిస్తుంది. దీనిని రాయడం వల్ల పొడి చర్మం తగ్గి మొటిమలు కూడా తగ్గుతాయి. చర్మ సమస్యల్ని దూరం చేస్తుంది. అలోవెరా చర్మ రంగుని మెరుగ్గా చేసి సన్ టాన్, నల్ల మచ్చల్ని దూరం చేస్తుంది.

**దోసరసంలో వీటిని కలిపి ముఖానికి రాస్తే మచ్చలు తగ్గి మెరుస్తుంది..?**

**ప్యాక్ ఎలా వేయాలంటే..**ముందుగా 2 టేబుల్ స్పూన్ల అలోవెరా జెల్‌ని ఓ కప్పులోకి తీసుకుని అందులోనే పావు టీ స్పూన్ పసుపు, అరకప్పు రోజ్ వాటర్ వేసి బాగా కలపండి. దీనిని గాలి చొరబడని కంటెయినర్‌లో పెట్టి ఫ్రిజ్‌లో స్టోర్ చేయండి. దీనిని రోజు రాత్రి పడుకునే ముందు రాస్తే చర్మంపై ఉన్న మచ్చలు, ముడతలు తగ్గి స్కిన్ మెరుస్తుంది.

గమనిక: నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.





# ఆముదం ఆకులతో ఇలా చేస్తే బాడీ పెయిన్స్ తగ్గుతాయుట..

పెరిగిన అవగాహనతో చాలా ఆముదాన్ని వాడుతున్నారు. దీని వల్ల చాలా లాభాలున్నాయి. పాత కాలం నుంచి ఈ నూనెని వాడడం విశేషం. ఈ నూనెలో ఎన్నో బెనిఫిట్స్ ఉన్నాయి. ఆయుర్వేదంలో ఈ నూనెని ఎన్నో రకాలుగా వాడతారు. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి గాయాలను నయం చేయడం నుంచి మలబద్ధకం వరకూ అన్నింటినీ దూరం చేస్తాయి.



**ఆముదంతో లాభాలు..**ఆముదం ఆకులని గతంలో చాలా రకాలుగా వాడేవారు. దీని వల్ల కాళ్ళనొప్పులు, చేతి నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, నడుమునొప్పి, మెడనొప్పి, భుజనొప్పి వంటి సమస్యలకి వాడతారు.

**ఆయుర్వేదంతో కలిగే లాభాలు..??**

**ఆముదంతో లాభాలు..**

సాధారణంగా ఆముదాన్ని చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకూ కడుపులో నులి పురుగులని తగ్గించేందుకు 10 మి.లీ 15 రోజులకి ఓసారి వాడొచ్చు. రెగ్యులర్‌గా వాడితే అజీర్ణ సమస్యలు, పైల్స్, మొదలైన సమస్యలు తగ్గుతాయి.





**నోటి దుర్వాసనతో బాధపడుతున్నారా.. ఇలా చేయండి..?**


**నొప్పులని తగ్గించేందుకు..**నొప్పి నివారణికి ఏం చేయాలంటే ఆముదం ఆకులని తీసుకుని వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి నూనెలో ఫ్రై చేయాలి. ఆపై వాటిని గుడ్డలో కట్టి.. నూనెతో పాటు వేయించిన ఆకుల గుడ్డని నొప్పి ఉన్న చోట పెట్టండి. వీలైతే అక్కడ ముడివేయండి. దీని వల్ల ఇది నొప్పి నివారణిగా పనిచేస్తుంది.

**శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గాలంటే ఈ హెర్బల్ టీని తీసుకోండి..?**

**వాడే ముందు..**ఆముదం నూనె అజీర్తికి బాగా పనిచేస్తుంది. కడుపు సమస్యల్ని ఇది చాలా బాగా దూరం చేయగలదు. ఇందుకోసం వాడే ముందు ఆయుర్వేద డాక్టర్‌ని కలిసి వారి సలహా తీసుకోవడం ఉత్తమం.



# ఈ కూరగాయల్ని తింటే కిడ్నీల్లో రాళ్ళు కరుగుతాయుట..





కిడ్నీల్లో రాళ్ళు రావడం నేడు కామన్ అయింది. ఈ సమస్య రావడానికి చాలానే కారణాలు ఉన్నాయి. సరిలేని ఆహారం తీసుకోవడం, తక్కువగా నీరు తీసుకోవడం ముఖ్య కారణాలు. కిడ్నీ స్టోన్స్ వచ్చిందంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. వెంటనే ట్రీట్‌మెంట్ తీసుకోవడం చాలా ముఖ్యం. అయితే, ఈ సమస్యని తగ్గించుకోవడానికి ఇంటి చిట్కాలు కూడా హెల్ప్ చేస్తాయి. తినే ఆహారంలో కూడా కొన్ని మార్పులు చేసుకోవడం మంచిది. కొన్ని ఫుడ్స్ తీసుకోవడం మంచిది. మరి ఆ ఫుడ్స్ ఏంటో తెలుసుకోండి.





**కిడ్నీ స్టోన్స్ లక్షణాలు..**

- మూత్రంలో రక్తం..
- వికారం
- వాంతులు
- తరచుగా మూత్ర విసర్జన
- నడుము కింద నొప్పి
- తీవ్ర కడుపు నొప్పి

**కొన్ని ఫుడ్స్ తీసుకుంటే కిడ్నీ స్టోన్స్ తగ్గుతాయి. అవేంటో తెలుసుకోండి.**

**కిడ్నీల్లోని రాళ్ళకి ఎలాంటి ట్రీట్‌మెంట్ ఉంటుంది..??**

**పాలకూర..**

పాలకూరలో కూడా ఫైబర్, మెగ్నీషియం, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇది మూత్రపిండాలకు ప్రయోజనకరంగా ఉంటుంది. మూత్రపిండాల్లో రాళ్ళు ఏర్పడకుండా ఉంటాయి. ఈ పాలకూరని సలాడ్స్, సూప్స్, ఆమ్లెట్స్, సైడ్ డిష్‌గా తినొచ్చు. స్మూతీస్, పాస్తాకు బచ్చలకూరని యాడ్ చేయొచ్చు.


**బెల్ పెప్పర్స్..**క్యాప్సికమ్‌లో విటమిన్ సి, ఎలు పుష్కలంగా ఉంటాయి. వాటిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇది మూత్రపిండాలను ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షించడంలో సాయపడుతుంది. మీరు తరిగిన క్యాప్సికమ్స్‌ని సలాడ్స్, వెజిటేబుల్ మెరినేడ్స్‌లో యాడ్ చేయొచ్చు. బజ్జీ, స్టఫ్ క్యాప్సికమ్స్‌లా చేసి తినొచ్చు.

**దోసకాయ..**దోసకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. మూత్రవిసర్జనని పెంచుతుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్ళని తొలగించడంలో సాయపడుతుంది. మీరు సలాడ్, శాండ్‌విచ్, దోసకాయని జ్యూస్‌లా చేసుకుని తీసుకోవచ్చు.

**ముల్లంగి..**ముల్లంగిలో తక్కువ పొటాషియం, ఎక్కువగా నీటి శాతం ఉంటుంది. ఇది కిడ్నీలకు మంచిది. మీరు సలాడ్‌లో ముల్లంగిని ముక్కలు వేసి కొద్దిగా ఉప్పు కలిపి తీసుకోచ్చు.

**వాము ఆకులు..**వాములో యాంటీ ఆక్సిడెంట్స్, పొటాషియంలు ఉంటాయి. ఇవి శరీరంలోని ద్రవాల బ్యాలెన్స్‌ని కాపాడతాయి. ఇది మూత్రపిండాల్లో రాళ్ళ సమస్యని తగ్గిస్తుంది. మీరు వాముఆకులని పచ్చిగా తీసుకోవచ్చు. వీటిని సలాడ్స్, సూప్స్, స్మూతీల్లా చేసుకుని తీసుకోవచ్చు.

# తిన్న తర్వాత గుండెల్లో మంటగా ఉంటుందా.. వీటిని తాగండి..



కొంతమందికి తిన్న వెంటనే గుండెల్లో మంటగా ఉంటుంది. గొంతు, ఛాతీ నొప్పిగా, మండినట్లుగా ఉంటుంది. దీనికి ముఖ్య కారణం అసిడిటీ. ఇది కడుపులోని గ్యాస్ట్రిక్ గ్రంథి నుండి అధిక యాసిడ్ స్రావం వల్ల వస్తుంది.






**కడుపు నొప్పికి కారణాలు..**ఆమ్లత్వం కారణంగా కడుపులో చికాకు ఉంటుంది. దీనికి కారణాలు.. ఎక్కువసేపు ఆకలితో ఉండడం. టీ, కాఫీలు తాగడం, నూనె, మసాలా ఫుడ్స్ తినడం, ధూమపానం, మద్యం తీసుకోవడం. దీని వల్ల అసిడిటీ పెరిగి కడుపు నొప్పి వస్తుంది. ఈ సమస్య నుండి రిలీఫ్ అవ్వాలంటే ఏం చేయాలంటే..

**గ్యాస్ అసిడిటీని తగ్గించే టిప్స్..??**

**అల్లం..**అల్లం రసం తక్కువ మొత్తంలో తీసుకుంటే ఆహారం జీర్ణమవుతుంది. ఇది కడుపులో మంట నుండి ఉపశమనం అవుతుంది. మీరు అల్లం టీని తాగొచ్చు.

**నిమ్మరసం..**ఓ గ్లాసు గోరువెచ్చని నీటిలో సగం నిమ్మకాయ రసం, ఓ చెంచా తేనె కలపండి. దీనిని తాగితే కడుపులో ఉత్పత్తి అయ్యే యాసిడ్ తగ్గుతుంది.





**సోంపు..**సోంపు తిన్నా కూడా కడుపులో చల్లగా ఉంటుంది. తిన్న తర్వాత కాస్త సోంపుని నమిలి తినండి. లేదా నీటిలో మరిగించి తీసుకోండి. రాత్రి నీటిలో సోంపు వేసి నానబెట్టి ఉదయాన్నే తాగాలి. సోంపు బదులు జీలకర్ర కూడా వాడొచ్చు.

**చల్లని పాలు..**చల్లని పాలు తీసుకుంటే కూడా కడుపులో ఇబ్బంది తగ్గుతుంది. చక్కెర కలపని ఓ గ్లాసు చల్లని పాలు తాగాలి. రాత్రి పడుకునే ముందు తాగితే రిజల్ట్ ఉంటుంది.

**మజ్జిగ..**మజ్జిగ కడుపుని చల్లగా చేస్తుంది. ఓ గ్లాసు మజ్జిగలో కొద్దిగా నల్ల ఉప్పు, వేయించిన జీలకర్ర పొడి కలిపి తాగండి. దీని వల్ల కడుపులోని ఆమ్లత్వం తగ్గుతుంది.

**తులసి..**కొన్ని తులసి ఆకులని నమిలి తీసుకోవడం వల్ల గుండెల్లో మంట నుండి ఉపశమనంగా ఉంటుంది. దీనిని నీటిలో వేసి మరిగించొచ్చు. లేదా టీలా చేసుకుని తాగొచ్చు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com